నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | ఫిబ్రవరి 27, 2024 | www.navatelangana.com

ఇంటర్ విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-దేవరకొండ

పట్టణంలో బీసీ బాలికల హాస్టల్‌లో సోమవారం బీసీ పొలిటికల్ యువజన జేఏసీ ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షురాలు జూలూరి ధనలక్ష్మి బాలనారి గౌడ్ ఆర్థిక సహాయంతో ప్యాడ్లను అందించారు. ముఖ్య అతిథిలుగా బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ కొండ మల్లేపల్లి మండల అధ్యక్షులు కలగోని రమేష్, వార్డెన్ రేణుక, పచ్చిపాల మహేష్ యాదవ్, ఆంజనేయులు, సుధాకర్, లలిత తదితరులు పాల్గొన్నారు.

మినీ అంగన్వాడీలకు అప్ గ్రేడ్ కాపీల అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



మినీ అంగన్వాడీ టీచర్లను మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా అప్ గ్రేడ్ చేసిన కాపీలను సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో టీచర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మినీ అంగన్వాడీ టీచర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి, నకిరేకల్ ప్రాజెక్ట్ సిడిపివో అగ అశ్ర అంజం, సెక్టార్ సూపర్వైజర్ లు అంజలి,సరిత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి... రెండు గ్యారంటీలు అమలు

- 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్
- రూ.500 లకు గ్యాస్ పథకం
- నిరుపేదలకు తగ్గనున్న భారం
- కసరత్తు పూర్తి చేసిన అధికారులు



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల వివరాలు

జిల్లా	రేషన్ కార్డులు
నల్గొండ	4,66,182
సూర్యాపేట	3,24,224
యాదాద్రి భువనగిరి	2,16,853

ఉమ్మడి జిల్లాలో కరెంటు కలెక్షన్ వివరాలు

జిల్లా	కరెంట్ కలెక్షన్
నల్గొండ	4,12,424
సూర్యాపేట	3,16,350
యాదాద్రి భువనగిరి	2,60,427

ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రాష్ట ప్రభుత్వం గ్యారెంటీలను అమలు చేసేందుకు కసరత్తు చేపట్టింది. ఇప్పటికి రెండు గ్యారెంటీలను అమలు చేస్తున్న ప్రభుత్వం నేటి నుంచి మరో రెండు గ్యాలరీలను అమలు చేసేందుకు సన్నద్ధమవుతుంది. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం నిరుపేదలకు 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు పొందే గ్యారంటీలను అమలు చేస్తున్నారు. నేటి నుంచి మరో రెండు గ్యారెంటీలు అయినా 200 యూనిట్లు విద్యుత్ వాడుకున్న వారికి ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ పథకం అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ రెండు పథకాలు కూడా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికే ఈ పథకాలు వర్తింపజేయనున్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అధికారులు అర్హులను గుర్తించడంతో వారికీ ఈ పథకాలు వర్తించనున్నాయి. దీనితో నిరుపేదలకు కరెంట్, గ్యాస్ భారం తగ్గనున్నాయి. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దృష్టిలో ఉంచుకొని ఈ పథకాలను ఇప్పుడే అమలు చేసి రాజకీయ లబ్ది పొందాలని ప్రభుత్వ ఆలోచన.

నవతెలంగాణ -మిర్యాలగూడ

గృహజ్యోతి పథకం కింద నిరుపేదలకు ఉచిత కరెంటు అందించనున్నారు. 200 విద్యుత్ వాడకం చేసుకున్న వారికి ఉచిత విద్యుత్ వర్తించనుంది. ఈ పథకాన్ని కూడా ప్రధాన అర్హతగా తెల్ల రేషన్ కార్డును నిర్ణయించారు. ఇప్పటికే విద్యుత్ అధికారులు ఇంటింటికి తిరిగి సర్వీస్ నెంబర్ తో పాటు ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ సేకరించి అనుసంధానం చేశారు. విద్య శాఖ అధికారులు ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌లో ఈ వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ పథకం కింద ఇంటి యజమానితోపాటు కిరాయి దారులకు కూడా వర్తిస్తుందని ప్రభుత్వ ప్రకటించడంతో అద్దెకున్న వారి వివరాలు కూడా సేకరించారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వివరాలు విద్యుత్ సంస్థ సాఫ్ట్‌వేర్‌ల్లో అప్లోడ్ చేసింది. విద్యుత్ యూఎస్సీ నెంబర్ నమోదు చేయగానే యాప్ లో ఇంటి యజమాని వివరాలు కనిపిస్తున్నాయి. ఇంట్లో కిరాయిదారులు ఉంటే వారి వివరాలు నమోదు చేశారు అయితే రేషన్ కార్డులు ఎంతమంది ఉన్నా ఒక మీటర్ కి ఉచిత విద్యుత్ వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు ఒక ఇంట్లో ముగ్గురు ఉన్నట్లయితే వారికి విడివిడిగా రేషన్ కార్డు ఉంటేనే ఈ పథకానికి అర్హులు అవుతారని అధికారులు స్పష్టం చేశారు. ఇక రేషన్ కార్డు లేని వారు పథకానికి దూరమయ్యే పరిస్థితి నెలకొంది. జిల్లా వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం వేలాదిగా దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఉచిత విద్యుత్ పథకానికి తెల్ల రేషన్ కార్డు నిబంధన విధించడంతో చాలామంది పేద, మధ్యతరగతి వారికి రేషన్ కార్డు లేకపోవడం కారణంగా ఈ పథకానికి దూరమయ్యే పరిస్థితి దాపురించింది. ఫలితంగా అర్హులైన వారు నష్టపోయే అవకాశం ఉంది. దరఖాస్తు చేసుకున్న వారందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేద ప్రజలు కోరుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9,89,201 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం చేసే వినియోగదారులు సుమారు 9 లక్షల మంది వినియోగదారులు ఉంటారు. నల్గొండ జిల్లాలో 4,12,424 గృహ విద్యుత్ వినియోగదారులు ఉండగా ఇందులో ప్రతి నెల 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వినియోగదారులు 3,95,513 సర్వీసులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

నగదు బదిలీ యోచనలో గ్యాస్ పథకం

తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ రూ.500 గ్యాస్ పథకం ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నివేదికను తయారుచేసి అమలు చేసేందుకు అధికారులు ఏర్పాటు చేపట్టారు. ఈ పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు సిద్ధం చేసింది. ప్రస్తుతం గ్యాస్ ధర 1150 ఉండగా ప్రస్తుతం రూ 955 ధర ఉన్నది. గతంలో వినియోదారుల ఖాతాల్లో ఎక్కువ మొత్తంలో రాయితీ జమా కాగా కొన్ని నెలలుగా తక్కువగా అంటే 50 రూపాయలు మాత్రమే జమ అవుతుంది. దీంతో సామాన్యులు గ్యాస్ వినియోగంపై ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం నిరుపేదలు సంవత్సరానికి మూడు నుంచి ఐదు సిలిండర్లు మాత్రమే వినియోగిస్తున్నారు. అంటే 70 నుంచి 90 రోజులకు ఒక సిలిండర్ చొప్పున సామాన్యులు గ్యాస్ ను వినియోగిస్తున్నారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం సంవత్సరానికి మూడు లేదా ఐదు సిలిండర్లు మాత్రమే సబ్సిడీ గ్యాస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ముందుగా రూ.500 గ్యాస్ వినియోగదారునికి అందించి మిగిలిన సబ్సిడీ మొత్తాన్ని గ్యాస్ ఏజెన్సీలకు ఇవ్వాలని యోచించింది. కానీ అలా చేస్తే ఉపయోగం ఉండదని ముందుగా వినియోగదారుడు మొత్తం డబ్బులు చెల్లించి గ్యాస్ తీసుకుంటే రూ.500 పోను మిగిలిన మొత్తం ఆ వినియోగదారుడి ఖాతాలో జమ చేసి నగదు బదిలీ చేసే ఆలోచన చేసినట్లు సమాచారం. అలా చేయడంవల్ల వినియోగదారుడు ఖాతాలో నగదు జమాయి లబ్ది చేకూరుతుందని దానివల్ల ఉపయోగం ఉంటుందని ఆలోచన చేసినట్లు తెలుస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 17,85,215 మంది గ్యాస్ వినియోగదారులు ఉండగా తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారు 10,07,259 మంది ఉన్నారు. వీరందరికి గ్యాస్ లబ్ది చేకూరనుంది.

ప్రజల నుంచి 50దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ప్రజావాణి కార్యక్రమంలో పలు శాఖలకు సంబంధించిన 50 దరఖాస్తులు అందినట్టు జిల్లా స్థాయి అధికారులు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, డీఈవో బిక్షపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను కోరారు.(గ్రీవెన్స్ కార్యక్రమంలో భాంగంగా ప్రజావాణి కి కట్టంగూరు నుండి వచ్చిన అంగవైకల్యం గల ఏర్పుల వెంకన్న అనే వ్యక్తికి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి హౌసింగ్ పీడీ రాజకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, డీఈవో బిక్షపతి, స్త్రీ, శిశు, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి బి. సక్కుబాయి లు కలిసి ట్రై సైకిల్ ను అందజేశారు.

డబ్ల్యూటీవో నుండి భారత్ బయటికి రావాలి

- రైతు సంఘం రాష్ట సహాయ కార్యదర్శి ప్రమీల

నవ తెలంగాణ-నకిరేకల్



డబ్ల్యూటీవో నుండి భారత్ బయటకు రావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట సహాయ కార్యదర్శి కందాల ప్రమీల డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలో రైతులపై జరిపిన కాల్పులను వ్యతిరేకిస్తూ నల్ల బ్యానర్ తో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా అబుదాబిలో డబ్ల్యూటీవో సదస్సు ప్రారంభం కానున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా క్విట్ ఇండియా డే గా పాటిస్తున్నామన్నారు. రైతులకు మినిమం సపోర్టు ప్రైస్ మంజూరు చేయకుండా భారత ప్రభుత్వాన్ని బలవంతం చేయడంతో పాటు సబ్సిడీల ప్రయోజనాల ను నేరుగా బదిలీ చేయాలని వాదించడం ద్వారా పీడీఎస్ యు ను ఉపసంహరించుకోవాలని డబ్ల్యూటీవో ఒత్తిడి చేస్తుందని పేర్కొన్నారు. ఈ రెండు ప్రతిపాదనలు రైతులు, పేద ప్రజలకు ఆహార భద్రత తో పాటు దేశ సార్వభౌమత్వానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఢిల్లీ సరిహద్దుల ఆందోళన చేస్తున్న రైతుల ట్రాక్టర్లను పోలీసులు దగ్ధం చేసి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. నిరసనలో మృతి చెందిన వారికి రూ. కోటి నష్టపరిహారం తో పాటు ధ్వంసమైన 100 ట్రాక్టర్ల మరమ్మత్తుల ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దిగి రాకుంటే మార్చి 14న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, రైతు సంఘం ఉపాధ్యక్షురాలు గురుజ స్వరూప, బొడ్డుపల్లి లక్ష్మ నరసయ్య, ఒంటెపాక కృష్ణ, నరసింహారెడ్డి, అదిమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే పేదరికం దూరం



- రోడ్లు ,భవనాలు , సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విద్యతోనే పేదరికం దూరం చేయవచ్చని రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నిర్మించిన ఇంజనీరింగ్ కళాశాల, స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఆంపి థియేటర్, ఎగ్జామ్ బ్రాంచ్ భవనాలను సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అండ్ నాలెడ్జ్, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్, తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యోగార్థులను , విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేవలం విద్య మాత్రమే సవాళ్లను ఎదుర్కొనే శక్తిని యుక్తిని ఇస్తూ సగౌరవంగా మనిషిని నిలబెట్ట గలుగుతుందన్నారు. గ్రామీణ పేదరిక, మధ్యతరగతి నేపథ్యాల నుండి వచ్చిన ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపకుండా స్వశక్తితో ఎదిగే మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఉపాధి కల్పించే వారిగా రూపాంతరం చెందాలని ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని దక్షతలతో సంకల్ప బలంతో ఎదగాలని సూచించారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం రచించిన వింగ్స్ ఆన్ ఫైర్ పుస్తకంలోని అంశాలను ప్రస్తావించారు. ప్రభుత్వం రాబోవు రోజుల్లో మరిన్ని ఉద్యోగ అవకాశాల కల్పనకు నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు తెలిపారు. తమ సంస్థ ద్వారా నిరుద్యోగులకు శిక్షణ కార్యక్రమాలు, పుస్తకాలు అందించనున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయం గురించి ప్రస్తావిస్తూ తన కృషితో, చొరవతో నాటి ప్రభుత్వాన్ని ఒప్పించి సాధించుకున్న విశ్వవిద్యాలయ అభివృద్ధికి 100 కోట్ల తో ప్రణాళికలు రచించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు విశేష స్పందన రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశంలో పేరెన్నిక గల సంస్థలు సుమారు 127 వరకు కార్యక్రమంలో పాలు పంచుకోవడం హర్షదాయకమన్నారు. రాబోవు రోజుల్లో నల్లగొండ పట్టణం లోని ఎన్జీ కళాశాలలో సైతం నిర్వహించ నున్నట్లు తెలిపారు.

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాబ్ మేళాకు సుమారు పదివేల వరకు నిరుద్యోగులు హాజరైనట్లు టాస్క్ ప్రతినిధులు తెలిపారు. తుది ఫలితాలను అభ్యర్థులకు తెలియజేయనున్నట్లు కంపెనీ ప్రతినిధులు వివరించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా ఎస్పీ చందన దీప్తి, జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, టాస్క్ చైర్మెన్; ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి ,రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, పాలకమండలి సభ్యులు కృష్ణారెడ్డి, ఆచార్య అంజిరెడ్డి డా బోయ కోటేశ్వరరావు, ఆచార్య ఆకుల రవి, సూర్యనారాయణ రెడ్డి, సోమ రమేష్, ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గోన రెడ్డి, అధికారులు శ్రీ ప్రేమ్ కరణ్ రెడ్డి, శ్రీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ అబ్బగోని రమేష్, పాశం రామ్ రెడ్డి, డా ప్రేమ్సాగర్ అరుణప్రియ, దోమల రమేష్, మిర్యాల రమేష్ వెంకటరమణారెడ్డి మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్‌చెస్ ఓవరాల్ చాంపియన్‌గా చిద్విలాసిని

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని హౌసింగ్ బోర్డు చైతన్య హైస్కూల్ ఏడవ తరగతి చదువుతున్న కుమ్మరికుంట్ల చిద్విలాసిని కోదాడలో యూనిక్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. సోమవారం చైతన్య పాఠశాల కరస్పాండెంట్ రెడబోతు నర్సిరెడ్డి, ప్రిన్సిపాల్ జయంతిలు అభినందించారు.200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న పోటీలలో చిద్విలాసిని ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రతిభ పాటవాలను గుర్తించడంతో పాటు వారిని ప్రోత్సహించి ఉన్నతస్థాయికి తీసుకుపోయేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ హెల్పర్లకు పాత పద్ధతిలోనే పదోన్నతి కల్పించాలి

- ప్రమోషన్ వయస్సును 50 కు పెంచాలి : తుమ్మల వీరారెడ్డి
- కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



అంగన్వాడీ హెల్పర్లకు ఎస్ఎస్సీ అర్హతతో పాత పద్దతిలో ప్రమోషన్ సౌకర్యం కల్పిస్తూ 50 సంవత్సరాల వరకు వయసు పరిమితి ఉండే విధంగా చూడాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి కోరారు. ఆ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా శిశు సంక్షేమ అధికారి లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ లో 9వేల అంగన్వాడీ ఉద్యోగుల పోస్టులు ఖాళీ ఉన్నాయని ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తే వెంటనే భర్తీ చేస్తామని ప్రకటించడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. కానీ ఇదే సమయంలో అంగన్వాడీ కార్యకర్తలకు ప్రమోషన్ సౌకర్యం, విద్యార్హత ఎస్ఎస్సి ఉన్న దానిని ఇంటర్ కి మార్చారని, దీనివల్ల అనేక సంవ్సరాల తరువాత వస్తున ఖాళీ పోస్టుల భర్తీ ద్వారా వచ్చే ప్రమోషన్ సౌకర్యానికి ఎక్కువమంది అంగన్వాడీ హెల్పర్స్ ప్రభుత్వం చేసిన నిర్ణయంతో తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 70,000 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఇందులో సగం మంది అంగన్వాడి హెల్పర్లు గత 45 సంవత్సరాలకు పైగా అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర అనేక రాష్ట్రాలలో ఎస్ఎస్సీ అర్హత ప్రకారమే హెల్పర్లకు ప్రమోషన్ ఇస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రమోషన్ ఇచ్చి న్యాయం చేయాలని, ప్రమోషన్ వయసు 50 ఏండ్లకు పెంచాలని కోరారు. లేనిచో రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య, ఏర్పుల యాదయ్య , జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి. సరిత, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.సునంద, హెల్పర్స్ ఎం. సుజాత, భాను చంద్ర, అండాలు, రేవతి, వెంకటమ్మ యాదమ్మ ఇందిరా, ఎల్లమ్మ, వజ్రమ్మ, లక్ష్మీ, పద్మ సుమలత, అనసూయ, సరిత, రాములమ్మ పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

ప్రజా సమస్యల పరిష్కరించడానికి పోలీసులు కృషి చేయాలని ఎస్పీ చందనా దీప్తి అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

ఆటో యూనియన్ ఎన్నిక

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ, కొండమల్లేపల్లి ఆటోయూనియన్ ఎన్నికలు సోమవారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా అందుగు జానయ్య, అధ్యక్షులుగా ఎండి జానీ బాబా, ఉపాధ్యక్షులుగా అంకూరి చిన్న రాజు, వి. యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా మూడవత్ సూక్య, సహాయ కార్యదర్శిగా తోటపల్లి నాగేష్, ఈ. సాంబ, కార్యనిర్వాహక కార్యదర్శి మెడవోని మల్లేష్, ఎండి అఖిల్, కోశాధికారి వెంకన్న తో పాటు మరో 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

విద్యార్థులు శాస్త్రీయదృక్పథాన్ని పెంపొందించుకోవాలి

- శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. సోమవారం స్థానిక శాస్త్రపాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్ పోటీల బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మూడత్వాన్ని నిర్మూలించి సమాజాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఎంఈఓ బాలాజీనాయక్ మాట్లాడారు. మూఢనమ్మకాల నిర్మూలనకు జనవిజ్ఞానవేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వ్యాసరచన పోటీలలో శాస్త్ర హైస్కూల్ ప్రథమ బహుమతి, ఎస్ఆర్‌డీజీ పాఠశాల ద్వితీయ బహుమతి, ఆదిత్య తృతీయ బహుమతులు గెలుచుకున్నాయి.క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి శాస్త్ర హైస్కూల్ ద్వితీయ బహుమతి ఆర్యన్ హైస్కూల్, తృతీయ బహుమతి, ఎస్వీ మోడల్ పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో శాస్త్ర పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి,సింధు,డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమడబోయిన అర్జున్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల్‌రెడ్డి, సామాజికవేత్త డాక్టర్ రాజు, సమూహ రైటర్స్‌ఫోరం కస్తూరి ప్రభాకర్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య,జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, చిత్రకారుడు విజయ్ ప్రదర్శించిన చిత్రాలు విద్యార్థులు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గాయకులు జె.శ్రీనివాసచారి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు ప్రాథమిక ఉన్నత పాఠశాల 1985- 86 సంవత్సర పూర్వ విద్యార్థులు ప్యాడ్లు, పెన్నులు ,పెన్సిల్లు, స్కేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పానుగుళ్ల వెంకటేశం మాట్లాడుతూ ఈ సంవత్సరం 10/10 ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు 5116 రూపాయలు బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తాటి ధనుంజయ, పైళ్ళ మల్లేశం, కోయగూర లింగస్వామి, మందుల జంగయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండకింది అంజిరెడ్డి ,మాజీ సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ, ఎ బుచ్చిరెడ్డి, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శుభచరణ్‌సింగ్ మృతికి నిరసనగా ట్రాక్టర్ ర్యాలీ

నవతెలంగాణ-మునగాల



ఢిల్లీలో రైతుసంఘ ర్యాలీపై జరిగిన పోలీస్‌కాల్పుల్లో మరణించిన రైతు శుభచరణ్‌సింగ్ మృతికి నిరసనగా సోమవారం రైతుసంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకట్‌రెడ్డి మాట్లాడారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని విమర్శి ంచారు.ఏడాది కింద రైతాంగానికి ఇచ్చిన హామీలను మోడీ విస్మరించారన్నారు.ఈ కార్యక్రమంలో బెర్రి శ్రీరాములు, షేక్ సైదా,చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, దేవరం శ్రీనివాస్‌రెడ్డి, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, రైతుసంఘం నాయకులు కాసర్ల వెంకట్, కిన్నెర వెంకన్న, సీఐటీయూ నాయకులు బచ్చలకూరస్వరాజ్యం, గడ్డం వెంకన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

మంగళవారం | ఫిబ్రవరి 27. 2024 | www.navatelangana.com

ప్రతి కార్యకర్తనూ కాపాడుకుంటాం

- ఎమ్మెల్యే మందులసామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమంతో పాటు ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.సోమవారం శాలి గౌరారం మండలకేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పుల్లూరి దేవేందర్ కుమార్తె వివాహానికి ఆయన హాజరై రూ.2లక్షల ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా దేవేందర్ కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



సోమ్లానాయక్‌కు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం పట్ల హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి

భారతదేశంలో అత్యున్నతమైన పురస్కరమైన పద్మశ్రీ అవార్డును ఒక బంజారాజాతికి చెందిన కేతావత్ సోమ్లానాయక్‌కు రావడం యువత్ బంజారాజాతి గర్వంగా భావిస్తుందని లంబాడీల ఐక్యవేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు భూక్యా పరదేశి నాయక్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ భగవద్గీతలో ఉన్న అన్ని శ్లోకాలు బంజారాభాషలోకి మర్చి వారి రచనతో జాతికీర్తిని దేశ నలుమూలల చాటిచెప్పిన గొప్ప వ్యక్తి సోమ్లానాయక్ అన్నారు. వారి రచనలను మరియు వారి కీర్తిని గుర్తించి ప్రభుత్వం వారికీ పద్మశ్రీ ప్రకటించినదుకు సోమవారం వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ మాజీ చైర్మెన్ రాంచంద్రంనాయక్, స్టేట్ సెక్రెటరీ మాలునాయక్, ఎన్ఎస్‌యూఐ యూత్ నాయకులు అంగోత్ కృష్ణానాయక్, పడితీయనాయక్ తదితరులు పాల్గొన్నారు.



బీఎస్పీకి రాజీనామా చేసిన పిల్లుట్ల

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఎస్పీ సభ్యత్వానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరి రెండు న్నరేండ్లుగా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశానని తెలిపారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన ప్రవీణ్ కుమార్‌కు, రాష్ట్ర కార్యవర్గానికి, జిల్లా, నియోజకవర్గ,మండల, గ్రామస్థాయి నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నాతోపాటు జిల్లా ఈసీ సభ్యులు సందీప్‌గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కృష్ణయాదవ్, ఉపాధ్యక్షులు మదన్‌గౌడ్,పట్టణ కార్యదర్శి షేక్ ఆజార్‌బాబా, కోదాడ, మోతె మండలాల అధ్యక్షులు ఎల్లారావు, గోపి,కార్యనిర్వాహక కార్యదర్శి గోపినాదులు రాజీనామా చేశారు. తదుపరి భవిష్యత్ కార్యాచరణను సహచర నాయకులు కార్యకర్తలతో చర్చించి తెలియజేస్తామన్నారు.



ఇంటర్ ఇన్విజిలేషన్ డ్యూటీ ఆర్డర్స్‌ను వెనక్కు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్లుగా డ్యూటీలు వేయవద్దని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నన్నెబోయిన సోమయ్య, సిరికొండ అనిల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఈనెల 28 నుంచి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ విద్యతో సంబంధం లేని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు డ్యూటీలు వేయడం వలన దాదాపు 15 రోజులపాటు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతుందని తెలిపారు.తద్వారా ప్రాథమికపాఠశాలలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ విద్యాబోధనకు ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ బోధించే ప్రభుత్వ,ప్రైవేటు జూనియర్ కాలేజీల అధ్యాపకులను ఇన్విజిలేషన్ విధులకు డ్యూటీలు వేయాలని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను మినహాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారి,కలెక్టర్‌కు విన్నవించామన్నారు. అయినప్పటికీ జిల్లా విద్యాశాఖ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణకు డ్యూటీలు వేయడం అన్యాయమని ధ్వజమెత్తారు.వాటిని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రెస్ అకాడమీ చైర్మెన్‌గా శ్రీనివాసరెడ్డిని నియమించడం పట్ల హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మెన్‌గా నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం పల్లెపహాడ్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు కల్మెకొలను శ్రీనివాస్‌రెడ్డిని నియమిస్తూ ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు వారిని చైర్మెన్‌గా నియమించడంతో హర్షం వ్యక్తం చేస్తూ టీయూడబ్ల్యూజే సూర్యాపేట జిల్లా నాయకులు, కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ మీడియా, ప్రెస్ ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య సోమవారం హైదరాబాదులోని శ్రీనివాస్‌రెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్చం అందజేశారు.





సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఈజీఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని, గ్రామాలన్నీ సస్యశ్యామలమవుతాయని అన్నారు.గ్రామస్తులు హైవే రోడ్డు నుండి ఎస్సీ కాలనీ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్‌యాదవ్, నాయకులు గుర్రం సత్య నారాయణ,జలగం యోగానందం,నారగాని యాక స్వామి,పిఏసిఎస్ డైరెక్టర్ పసుల వెంకన్నయాదవ్, లింగాల వెంకన్న,డాక్టర్ కృష్ణయ్య,అనంతుల నాగలింగం, లింగాల రాములుగౌడ్,ఇంజమూరి అప్పయ్య, అబ్బాస్, జనార్దన్,లింగయ్య, ఎంపీడీవో సునీత,తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీఓ శశికళ, పంచాయతీ కార్యదర్శి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర కేంద్రశాసన చట్టం చేయాలి

- కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలు అమలుచేయాలి
- సమగ్ర భూపంపిణీ ప్రారంభించాలి
- వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

దేశంలో ఉన్న 20 కోట్ల వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్రకేంద్ర శాసన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని సుందరయ్యభవన్‌లో నిర్వహించిన ఆ సంఘం సూర్యాపేట జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశానికి తిండి పెడుతూ సంపదను సృష్టిస్తున్న వ్యవసాయకార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలునిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.రాష్ట్రంలో 31 లక్షల భూమి ఉందని ప్రతి కుటుంబానికి మూడెకరాల చొప్పున ఇవ్వాల్సి ఉందన్నారు. లక్షలాదిమంది ఇండ్లు, ఇండ్ల స్థలాల్లేక ప్రభుత్వం ఇస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నప్పటికీ పాలకులు పేదలకు ఇండ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు.రాష్ట్ర ప్రజలకుఅనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చినకాంగ్రెస్ ప్రభుత్వంఇచ్చిన 6 గ్యారంటీ స్కీములను వెంటనే అమలు చేయాలని కోరారు. భూమిలేని పేదలందరికీ కూలీబంధు



పథకం ద్వారా రూ.10 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రతిష్ట పరిచి 14 రకాల నితావసర వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు.ఆహారభద్రత చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని కోరారు.2006 అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడం లేదన్నారు. దేశంలో రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు.సామాజిక న్యాయం అమలు చేయాలని కోరారు.అందరికీ విద్య, ఉపాధి, కల్పించాలని కోరారు. ఉపాధికూలీలకు 200 రోజులు పనులు కల్పించి, రోజుకు రూ.600 చెల్లించాలని కోరారు. కనీసవేతన చట్టాన్ని అమలు చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు.పేదల అధీనంలో ఉన్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. పాలకవర్గాలు సంక్షేమం పేరుతో ఓట్లను దండుకుంటూ అధికారంలోకి వచ్చాక సంక్షేమరంగాన్ని సమాధి చేస్తుందన్నారు. వ్యవసాయరంగంలో యాంత్రీకరణతో పనిదినాలు తగ్గిపోయి కూలీలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందువ్యవసాయ కార్మికుల సంక్షేమానికిఏడాదికి రూ.12 వేల ఆర్థికసాయం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీఐటీయూ పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం, సీఐటీయూ జిల్లా నాయకులు కోటగిరి వెంకటనారాయణ,వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు సోమపంగు జానయ్య, సిరికొండ శ్రీను, హుస్సేన్, పటాన్ మహబూబ్‌అలీ, నారసాని వెంకటేశ్వర్లు, ఆరే రామకృష్ణారెడ్డి, రాపోలు సూర్యనారాయణ,దోసపాటి భిక్షం, కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు, పులసరి వెంకటముత్యం, కొల్లూరి బాబు,జంపాల స్వరాజ్యం, బత్తులరవి, శ్రీను, కిరణ్

వేసవి యాక్షన్‌ప్లాన్‌ను పటిష్టంగా చేపట్టండి

- ప్రజా అర్జీలపై స్పందించాలి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో వచ్చే వేసవి నేపథ్యంలో నీటి ఎద్దడి సమస్య ఎక్కడ కూడా ఉత్పన్నం కాకుండా పటిష్టచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అప్పారావు, డీఆర్డీఓ మధుసూదన్‌రాజుతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఎక్కడకూడా నీటి ఎద్దడి రాకుండా సంబంధిత



అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ఆమోదం తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నుండి సీసీరోడ్లు, డ్రయినేజీల పనులు చేపట్టాలని సూచించారు.జిల్లాలోని నాలుగునియోజక వర్గాలలో గృహలక్ష్మీ పథకాన్ని 200 మంది చొప్పున మొత్తం 800 మందిని, 16 ఆర్టీసీ బస్సుల్లో తీసుకెళ్లాలని ఆదిశగా చర్యలు చేపట్టాలన్నారు.అలాగే మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయం కల్పించాలని సబంధిత అధికారులను ఆదేశించారు. ఒక్కో బస్సుకు ఒక పోలీస్ అధికారి, లైజనింగ్ అధికారి, ఒక ఆశావర్కర్‌లను నియమించడం జరిగిందన్నారు.నియమించిన అధికారులు బస్సులను పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు జాగ్రత్తగా పరిశీలించి డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. ధరణిలో అనేక మార్పులు రాబోతున్నాయని, దరఖాస్తులను ఆర్డీవో, తహసీల్దార్ లెవెల్‌లోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉన్నందున ఆర్డీవో, తహసీల్దార్లు నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు. మరో మూడు వారాల పాటు ధరణి పై స్పెషల్ గ్రీవిన్స్ ఏర్పాటు చేసి ధరణి సమస్యలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అధికారులు సెలవులో ఉంటున్నారని ఖచ్చితంగా అధికారులు ప్రజావాణిలో హాజరు కావాలని అలాగే డీఆర్డీఏ లో ప్రజావాణిలో హాజరు కానీ ముగ్గురు ఏపీఎంలకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్ రాజును కలెక్టర్ ఆదేశించారు.మార్చి 31వరకు కొత్తగా గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు చేసుకునే అవకాశం ఉందని, కొత్త ఓటరు నమోదుపై అధికారులు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రజావాణి దరఖాస్తు లను అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని ఇప్పటి వరకు ప్రజాదర్బార్ లో 321 దరఖాస్తు లు వచ్చాయని వాటిలో 232 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మరో 89 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. ప్రజావాణిలో ఎక్కువగా వివిధ భూసమస్యలకు సబందించి 28, ఇతర శాఖలకు సంబంధించి 20 మొత్తం 48 దరఖాస్తులు అందాయని తెలిపారు.జిల్లాలో మత్స్యకారుల బలోపేతానికి కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మత్స్య కారులకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంక్ రుణాలు మంజూరుకు సంఘం ప్రతినిధులు, బ్యాంక్ అధికారులను సమన్వయం చేయాలని సూచించారు.గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులను మత్స్య శాఖకు బదలాయింపు చేయడం వలన అన్ని జీపీలకు ఎక్కడా సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని జీపీలకు ఉత్తర్వులు జారీ చేయాలనీ సూచించారు.జీపీలలో ఎండిపోయిన చెరువుల రకం (లీజు) నిబంధనల మేరకు మాఫీ చేయుటకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.చెరువులు కబ్జాలు కాకుండా ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీ అధికారులు సత్వరచర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘాల చీఫ్ ప్రమోటర్ బి.శ్రీనివాస్, వివిధ మండలాల సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

'డబ్ల్యూటీఓ నుండి భారత్ బయటికి రావాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్


వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీవో) నుండి భారత్ బయటికి రావాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య, తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపులో భాగంగా పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్‌లో డబ్ల్యూటీవో నుండి భారత్ బయటికి రావాలని డిమాండ్ చేస్తూ వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు అబుదాబిలో డబ్ల్యూటీవో



సూర్యాపేటలో..

సదస్సు ప్రారంభంకానున నేపథ్యంలో దేశవ్యాప్తంగా క్విట్ ఇండియాడేగా పాటిస్తున్నామని తెలిపారు. రైతులకు మినిమం సపోర్ట్ ప్రైస్ (ఎంఎస్‌పీ) మంజూరు చేయకుండా భారత ప్రభుత్వాన్ని బలవంతం చేయడంతో పాటు సబ్సిడీల ప్రయోజనాలకు నేరుగా బదిలీ చేయాలని వాదించడం ద్వారా పీడీఎస్‌ను ఉపసంహరించు కోవాలని డబ్ల్యూటీవో ఒత్తిడి చేస్తుందని విమర్శించారు. ఈ రెండు ప్రతిపాదనల వల్ల రైతులు, పేద ప్రజలు, ఆహారభద్రతకు ప్రమాదకరమని హెచ్చ రించారు.ఢిల్లీ సరిహద్దులో ఆందోళన చేస్తున్న రైతుల ట్రాక్టర్లను పోలీసులు దగ్ధం చేసి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. నిరసనలో మృతి చెందిన వారికి కోటి రూపాయలు నష్టపరిహారం పాటు ధ్వంసమైన 100 ట్రాక్టర్ల మరమ్మతుల ఖర్చులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి రాకుంటే మార్చి 14న చలోఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లిరాములు, సీఐటీయూ పట్టణ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయినకిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పులుసు సత్యం, సోమపంగ జానయ్య, రాపోలు సూర్యనారాయణ, జంపాల స్వరాజ్యం, చందర్‌రావు, పుల్లూరి సింహాద్రి, భరత్, వై.వీరాంజనేయులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) నుండి భారత్ బయటికి రావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతుసంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండలకార్యదర్శి కూసుసైదులు, సామ దామోదర్‌రెడ్డి, అచ్చయ్య, ఉప్పుల పరమేశ్, బాణాల మధుసూదన్‌రెడ్డి, తొట్లఅన్వేష్, బాణాల విజయరెడ్డి,బాణాల నర్సిరెడ్డి, గుణగంటి లింగయ్య ప్రవీణ్, ఉప్పులశంకర్, నవీన్ పాల్గొన్నారు.



నూతనకల్‌లో..

సూర్యాపేటకలెక్టరేట్ :ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యూటీఓ సమావేశాలు సోమవారం నుండి ఈనెల 29 వరకు అబుదాబిలో జరుతున్న సందర్భంగా ఈ



కోదాడలో...

సమావేశంలో నుండి భారత్ బయటికి రావాలని ఎస్‌కెఎం జాతీయ కమిటీ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ నుండి శంకర్ విలాస్‌సెంటర్ మొదలుకొని పీఎస్ఆర్ సెంటర్, పూలసెంటర్,పాత బస్టాండ్, అంబేద్కర్ బొమ్మ వరకు బైకులతో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకటరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, రైతాంగ సమితి జిల్లా కార్యదర్శి నాలెడ మాధవరెడ్డి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, టీపీఎఫ్ జిల్లా నాయకులు కోటయ్య, మండడి రాంరెడ్డి, దండ శ్రీనివాస్‌రెడ్డి, చామకూరి నర్సయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పోరడ్ల దశరథ, గాలి కృష్ణ, నర్సిరెడ్డి, ముత్తయ్య, శేఖర్, పాల్గొన్నారు.

అదేవిధంగా సీపీఐ(ఎం.ఎల్)మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని వాణిజ్య భవన్‌సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న,పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయకార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రమేష్, జిల్లానాయకులు ఎస్‌కె. సయ్యద్,పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం ఉణుక, ఆటోయూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు,వెంకటమ్మ,పద్మ, దుర్గాభవాని పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-చివ్వెంల

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన దూరజ్‌పల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... దురాజ్‌పల్లి గ్రామానికి చెందిన పొనుగోటి రుక్కమ్మ(60) ఉదయం ఆమె దురాజ్‌పల్లి గ్రామంలో జాతీయరహదారి పై రోడ్డు దాటుతుండగా విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపుకు కారు డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి రుక్కమ్మకు ఢీకొట్టడంతో తలకు, కాళ్లకు చేతులకు, ఇతరచోట్ల బలమైన గాయలై అక్కడికక్కడే మృతి చెందింది.మృతురాలి కూతురు మాధవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ నూతన విద్యా విధానం 2020ను రద్దు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు పొనుగోటి కోటయ్య డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని లాల్‌బంగ్లాలో పీడీఎస్‌యూ జిల్లా జనరల్‌బాడీలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్‌కుమార్ అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా పి.కోటయ్య పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యా విధానంలోకి మతతత్వాన్ని పెంచి పోషించడం కోసం నూతన జాతీయ విద్యా విధానం 2020ను తీసుకువచ్చి విద్యార్థుల మెదడులో మూఢనమ్మకాలను చొప్పించడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో స్వతంత్ర సమరయోధుల పాఠ్యాంశాలను తీసివేసి మతోన్మాదుల, బ్రిటీష్‌తొత్తుల చరిత్రలను తీసుకొచ్చి విద్యార్థులను పేడదోవ పట్టిస్తున్నారని తెలిపారు.విద్యార్థులు శాస్త్రీయపద్ధతిలో ఆలోచించి సమసమాజ స్థాపన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామనర్సయ్య, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్‌రావు, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు సింహాద్రి, భరత్, రహీం, ఉదయ్, వేణు, ప్రవీణ్, నాగరాజు, కామళ్ల శ్రీను, వక్కావంతుల నర్సింహారావు పాల్గొన్నారు.

విద్యారంగానికి ప్రయివేట్ టీచర్స్ లెక్చరర్స్ చేస్తున్న సేవలు గుర్తించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యారంగానికి ప్రయివేట్ టీచర్స్ లెక్చరర్స్ చేస్తున్న సేవలను గుర్తించాలని తెలంగాణప్రయివేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆయా కళాశాలల వద్ద ప్రయివేట్ టీచర్స్ లెక్చరర్స్‌ను ఆయన కలుసుకుని మాట్లాడారు.రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో 4లక్షల మంది టీచర్స్ స్కూల్స్‌లలో, మరో నాలుగులక్షల మంది లెక్చరర్స్ ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్, మెడికల్ కాలేజీలలో దాదాపు 50లక్షల మంది విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎంత మందికి టీచింగ్ చేస్తున్నారో, అంతకు ఎక్కువగానే ప్రయివేట్ విద్యాసంస్థల్లో టీచింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు చేస్తున్నారన్నారు. ఒక్క పాఠశాలల్లోనే 35లక్షల మంది విద్యార్థులకు ప్రయివేట్ టీచర్స్ బోధన చేస్తున్నారన్నారు.విద్యాసంస్థలు మధ్యలో ఇష్టారీతిన తీయడానికి వీలు లేకుండా చట్టం చేయాలని, అన్ని సంస్థలు ఈఎస్ఐ,పీఎఫ్ తప్పక ఇచ్చేలా చర్యలు చేపట్టాలనిన్నారు.ప్రయివేట్ సంస్థలకు కూడా టైమింగ్స్‌ను నియంత్రించేలా ఒకే ఏకీకృత విధానం ఉండాలన్నారు.మినిమం వేజ్ తప్పనిసరి చేసే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రయివేట్ టీచర్స్ లెక్చరర్స్ జిల్లా నాయకులు నర్సింగరావు, నాయకులు సైదిబాబు, లాయర్ ఉయ్యాల నర్సయ్య, టీచర్స్ లెక్చరర్స్ పాల్గొన్నారు.



ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక సీట్లు సాధించడం ఖాయం

నవతెలంగాణ-తుంగతుర్తి

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఘోరపరాజయం తప్పదని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని,స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని రూ.72 లక్షల నిధులతో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 పైగా పార్లమెంటు స్థానాలు గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఇప్పటికీ టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఇష్టాను రీతిగా మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వం కూలిపోతుందని మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతాడని చెప్తున్నారని ఇది ఎలా సాధ్యమ వుతుందన్నారు. ప్రజాబలం కలిగిన ఉమ్మడి నాయకత్వం కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే దమ్ము బీఆర్ఎస్‌కు లేదన్నారు.ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రయత్నాలు చేస్తే బీఆర్ఎస్‌ను ప్రజలు బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేటీఆర్ ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాదని అంటున్నారని,కేటీఆర్నే ఎన్నికల ముందు బీఆర్ఎస్ ముఖ్యమంత్రిగా కేటీఆర్ ఉంటాడని ముందే ప్రకటిస్తే 39 సీట్లలో 9 సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ప్రభుత్వమని అది ఉమ్మడి నాయకత్వంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిందన్నారు.నల్లగొండ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాల్లో లక్షకు పైగా మెజారిటీ సాధిస్తామన్నారు.మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మన్ నియామకంలో సామాజిక న్యాయం పాటించి తుంగతుర్తికి తీగల గిరిధర్ రెడ్డి, తిరుమలగిరి మార్కెట్ కమిటీకి పాలకుర్తి రాజయ్య సతీమణి రామతారకు, శాలిగౌరారం మార్కెట్ కమిటీకి శంకర్‌రెడ్డిని నియమించామన్నారు.వైస్‌చైర్మెన్ ఎంపికలో సామాజిక న్యాయం పాటించి అందరికి న్యాయం కలిగే విధంగా చేస్తానన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉందని ప్రతిపక్షాలు చేసే విమర్శలను ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, నూతన మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ,రిటినేని శ్రీనివాసరావు,మడ్డి కృష్ణమూర్తి, తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు,కటకం వెంకన్న,దీప్లానాయక్,ముత్యాల వెంకన్న,వ్యవసాయ మార్కెట్ డీఎంఓ కేఎస్.శర్మ, డి ఈ కరుణాకర్‌రెడ్డి, ఏఈ అశోక్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రెటరీ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-రాజాపేట



రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీకి రావలసిన పెండింగ్ బిల్లు విషయంలో 18 నెలల నుంచి ఎస్. ఈ. ఐదు మాసాల నుంచి గుంటూరు ఫైనాన్స్ రెండు సంవత్సరాల 10 ఆర్ జి ఎస్ క్రీడా ప్రాంగణాలు స్మశాన వాటికలో పల్లె ప్రకృతి వనం నర్సరీలకు సంబంధించిన వెల్డింగ్ బిల్ వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ముందుకు పోదామని,నిధులు వెంటనే విడుదల చేయాలని కోరినారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రాజపేట కాజా మాజీ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడుకంచర్ల, శ్రీనివాస్ రెడ్డి, పెరుమాండ్ల కిషన్, ఇంజలక్ష్మి, బూరుగు భాగ్యమ్మ, నాగిర్తి గోపాల్ రెడ్డి, మూడవత రాములు, సీనియర్ సర్పంచ్ వంచ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-వలిగొండ



ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం వెలువర్తి గ్రామానికి చెందిన మంత్రి స్వామి తన వ్యక్తిగత పనిమీద మండల కేంద్రానికి వచ్చి తిరిగి వెళుతుండగా మండల కేంద్రంలో కామాక్షి జ్యువెలర్స్ షాపు ఎదురుగా చిట్యాల వైపు నుండి భువనగిరి వైపు వెళుతున్న లారీ నిర్లక్ష్యంగా వేగంగా వెనుకవైపును ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. భార్య మంత్రి మల్లమ్మ పిర్యాదు మేరకు స్థానిక ఎస్సై మహేందర్ లాల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అన్నం పెట్టే రైతుల ఉసురు తీస్తున్న కేంద్రం

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-రామన్నపేట


రామన్నపేట...

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించి, రైతు చట్టాలను పూర్తి స్థాయిలో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతులపై పోలీసులు చేసిన కాల్పులను నిరసిస్తూ మండల కేంద్రంలో సోమవారం సీపీఐ(ఎం) రైతు సంఘం ఆద్వర్యంలో సుభాష్ సెంటర్ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్బంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం రైతుల సమస్యలు పరిష్కరించాలని, ఉద్యమించిన రైతులపై నిర్బంధాలు మోపి ఎడువందల యాబై రైతుల మరణాలకు కారణమైన కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి చట్టాలను రద్దు చేస్తామని హామి ఇచ్చి వాటిని విస్మరించిందని ఆయన ఆరోపించారు. చట్టాలను రద్దు చేయాలని మరోమారు రైతులు బిజేపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. రాజ్యాంగ బద్దంగా హక్కుల కోసం ఉద్యమిస్తున్న రైతులు రాకుండా ముళ్ళ కంచెలతో, బారి కేడ్ లతో, రోడ్లపై మేకులు కొట్టి అడ్డుకోవడం సరికాదన్నారు. హర్యానా పోలీసు బలగాలతో కాల్పులు జరపడం వల్ల శుభకరన్ సింగ్ అనే యువ రైతు ప్రాణాలు కోల్పోయారన్నారు. పోరాటం చేస్తున్న రైతులతో చర్చించి, సమస్యలు పరిష్కరించకుండా ప్రాణాలు తీయడం ఎంటని ప్రశ్నించారు. మరణించిన యువ రైతుకు యాబై లక్షలు చెల్లించాలని, గాయపడిన రైతులందరిని ఆదుకొని పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, రైతు సంఘం మండల కార్యదర్శి బొయిని ఆనంద్, మండల నాయకులు గాదె నరేందర్, మీర్ ఖాజా అలి, కందుల హనుమంతు, ఎంపిటిసిలు బడుగు రమేష్, ఎర్రోళ్ళ లక్ష్మమ్మ పిట్టల శ్రీనివాస్, పులి భిక్షం, లెనిన్, బావాండ్ల పల్లి సత్యం, అంతటి సత్తయ్య, రాసాల రమేష్, బండ జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూ టీ ఓ) ఆంక్షల మేరకే కేంద్ర బీ జే పీ ప్రభుత్వం పాలనను కొనసాగించడాన్ని నిరసిస్తూ తెలంగాణ రైతు సంఘం , కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం రైల్వే గేట్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దహనం చేశారు.ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్,తెలంగాణ రైతు.కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య మాట్లాడుతూ రైతులకు మోడీ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చిన పంటలకు కనీస మద్దతు ధరను చట్టం చేస్తామని చెప్పి అమలు చేయకుండా, మల్టీ నేషన్ కంపెనీలకు, బడా కార్పోరేట్ సంస్థలకు భారీగా బ్యాంక్ లలో తీసుకున్న అప్పులను రద్దు చేస్తూ,అనేక రాయితీలు ఇస్తూ,దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతూ పనిచేస్తున్నాడని విమర్శించారు.. ఈ కార్యక్రమంలో పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బర్మ బాబు,తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు గడ్డం మంకయ్య, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు చిర బోయిన కొమురయ్య, వంగాల నర్సింహారెడ్డి, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు ఊరడి రామ చంద్రు, కుర్రి మార్కండయ్య, ఇక్కిరి కుమార్,అరుణోదయ నాయకుడు నమిలే అంజి బాబు, కొమ్మిడి గోపాల్ రెడ్డి, శికిలం వెంకటేష్,ఓరుగంటి మైసయ్య, కుండే బీరుమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆలోచనలు కనుగుణంగా కాలువల నిర్మాణం పూర్తి చేస్తాం

- తాగునీటికి ఇబ్బంది కలగకుండా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలి
- స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఆలోచనలు మారుతూ సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాలువను ప్రజల రైతుల ఆలోచనలకు అనుగుణంగా ఇక పెండింగ్ లేకుండా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సాగునీటి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు రైతులు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కాలువపై తమ సమస్యలను, అభిప్రాయాలను తెలియజేశారు. నీటిపారుదల శాఖ అధికారులు రైతుల అభిప్రాయాలను సమగ్రంగా నమోదు చేసుకొని ప్రతి చెరువు, కుంటలు నింపే విధంగా కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తామని నీటిపారుదల శాఖ డి ఈ కృష్ణారెడ్డి ఈ సందర్బంగా తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ధర్మ రెడ్డిపల్లి కాల్వ నిర్మాణం పూర్తికి 130 కోట్ల రూపాయలతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారని, త్వరలోనే నీటిపారుదల శాఖ అధికారులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి కి విన్నవించి నిధులు మంజూరు చేయించి, టెండర్లు పిలిచి కాలువ నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. కాలువ తవ్వకమూలంగా నేచురల్ సోర్స్ కూడా డామేజ్ అయిందని దాన్ని కాపాడడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల రైతులకు భూ సేకరణ అష్టపరిహారం కూడా అందించాల్సి ఉందని, స్లాబ్ కల్వర్టులు నిర్మించాల్సి ఉందని ఆయన తెలిపారు. జనం పల్లి, కక్కిరేణి, ఇస్కిల్లా, ఉత్త టూరు, నిధాన్ పల్లి, బోగారం, రామన్నపేట గ్రామాలలోని చెరువులకు ఫీడర్ ఛానల్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఎర్ర కాలువ నిర్మాణానికి కూడా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారన్నారు. కొన్ని చెరువులను నింపడం వల్ల దాని కింద ఉన్న చెరువులు కుంటల్లోకి నీరు అందుతాయని తద్వారా భూగర్భ జలాలు పెరిగి సాగు, తాగునీటి ఇబ్బందులు రాకుండా ఉంటుందని ఆయన అన్నారు. చిట్యాల, నార్కట్ పల్లి మండలాల రైతులకు కూడా సాగునీరు అందుతుందన్నారు. భూగర్భ జలాలు అడుగంటి నందున రానున్న రోజుల్లో తాగునీటి కష్టాలు రానున్నాయని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఈ కాలువలను పూర్తి చేసి శాశ్వత పరిష్కారం చూపిస్తాననితెలిపారు. 'మీరు (అధికారులు), మేము, నాయకులు' కలిసి సాగునీటిని తీసుకొచ్చి వారి సమస్యలు పరిష్కరించి రైతులను, ప్రజలను సంతృప్తి పరచాల్సి ఉందన్నారు. పిలాయిపల్లి కాలువ నుండి కూడా అవసరం ఉన్న చోట ధర్మా రెడ్డి పల్లి కాలువవైపు సాగునీరు మళ్లించే ప్రయత్నానికి అధికారులతో చర్చించి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డి ఇ లు సునీత, శ్రీనివాస్, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో యాకూబ్ నాయక్, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పున్న జగన్మోహన్, ఎంపిటిసిలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, మాడూరి జ్యోతి రామచంద్రరావు, గుత్తా నరసింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, సిరిగి రెడ్డి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను

నవతెలంగాణ-నిడమనూరు



అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను ,మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ ఆ పార్టీమండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయ కపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వివాహాలు అయినా పిల్లలు పుట్టి పెద్దవారైనప్పటికీ రేషన్ కార్డులు లేవని గతంలో ఉన్న కార్డుల లో కుటుంబాల సంఖ్య పెరిగాయని వారు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు రేషన్ కార్డును ప్రాధాన్యతగా తీసుకోవడంతో అర్హత కలిగిన లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య కోదండ చరణ్ రాజు కుంచెం శేఖర్ తోటపల్లి బాలనారాయణపొదిలి వెంకన్న ఇంజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో క్విజ్ పోటీలు

నవతెలంగాణ-ఆలేరుటౌను



పట్టణంలో సోమవారం శ్రీ వెంకటేశ్వర, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పి ఆర్ ఫౌండేషన్, పి.వి శ్యాంసుందర్‌రావు ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన పలు ప్రభుత్వ పథకాల గురించి, ప్రధాని నరేంద్ర మోడీ పై పలు అంశాలతో క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్బంగా మహిళా మోర్చా జిల్లాఅధ్యక్షురాలు మాధురి విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్విజ్ పోటీల ద్వారా, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, మహేష్, నరసింహారావు, గణేష్, నరేష్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్న మేడారం హుండీ ఆదాయం రూ.10.3 లక్షలు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని చిన్న మేడారం హుండీ లెక్కింపు సోమవారం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు గద్దెల ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని జరిపారు. హుండీలలో భక్తులు నగదు రూపంలో 6 లక్షల 3 వేల రూపాయలను సమర్పించుకోగా, 10 గ్రాముల మిశ్రమ బంగారం 50 గ్రాముల మిశ్రమ వెండి వస్తువులు కూడా వచ్చినట్లు , వివిధ కైకర్యాల ద్వారా రూ. 4,27,000 ఆదాయం వచ్చినట్లు మొత్తం 10 లక్షల 30 వేల రూపాయలు ఆదాయం చేకూరిందని నిర్వాహకులు వివరించారు.

రైతు శుభకరణ్ సింగ్ మరణం ముమ్మాటికి ప్రభుత్వం హత్యే

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రైతుల హక్కుల సాధన కొరకు దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్న రైతు శుభకరం సింగ్ మరణం ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వ హత్యని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహించాలని, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు. ఆలేరు పట్టణంలోని రంగనాయక వీధి, పోచమ్మ గుడి కాలనీలలో సోమవారం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఇక్బాల్ మాట్లాడుతూ ఢిల్లీలో దేశంలోని కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 2022లో ఉవ్వెత్తున ఎగిసిన రైతు ఉద్యమానికి తలవగ్గిన నరేంద్ర మోడీ ప్రభుత్వం,ఉద్యమాన్ని నిలుపుదల చేయడం కోసం నల్ల చట్టాలను నిలుపుదల చేసినట్లుగా అబద్ధపు హామీలను ఇచ్చిందని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో రైతులు తమ హక్కులను సాధిం చుకోవడం కోసం తిరిగి ఉద్యమం ప్రారం భించారని, జీర్ణించు కోలేని మోడీ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని రైతులను కాల్చి చంపడం పిరికిఎంధ చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు ఘనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేష్ , వడ్డేమాన్ బాలరాజు , కాసుల నరేష్ పాల్గొన్నారు.

రాంరెడ్డి కుంటను నింపాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



మండలంలోని పంతంగి గ్రామ రాంరెడ్డి కుంట ను పిల్లాయిపల్లి కాల్వ ద్వారా నింపి భూగర్భ జలాలు పెంచాలని కోరుతూ ఆ గ్రామ ఎంపీటీసీ బోయ ఇందిరసంజీవ సోమవారం ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని భూగర్భ జలాలు మొత్తం ఎండిపోయి కరువు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు.ఈ సీజన్లో వేసిన 10 శాతం వరి నాట్లు కూడా ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.పంతంగి గ్రామం పైనుంచి పిల్లాయిపల్లి కాలువ వెళుతుంద ని కాలువ నుండి పక్కనే ఉన్న రాంరెడ్డి కుంటను నింపితే 500 ఎకరాలు సాగులోకి వస్తాయని, భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు..ఎంపీపీ మాట్లాడుతూ తక్షణమే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీని ఇచ్చారు. ఆమె వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్ ఉన్నారు.

3న పార్లమెంటరీ స్థాయి సమావేశం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



మార్చ్3న భువనగిరి పార్లమెంటరీ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ కోరారు. సోమ వారంఎం ఆర్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం మండలకే ంద్రంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కోసం 3న నిర్వహించే నియోజకవర్గస్థాయి సమావేశానికి ముఖ్య అతిదిగా మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాముకుంట్ల బసవయ్య ,పెద్దల శ్రీనివాస్మాదిగ కంచర్ల గణేష్, సిర్పంగి మహేష్ , గంగయ్య ,బాబురావుమాదిగ సురేష్ పాల్గొన్నారు.

ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఉత్తటూరు గ్రామంలో మదర్ డెయిరీ(నార్ముల్) డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి 2.30 లక్షల రూపాయలతో, గంటకు 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను తన సొంత నిధులతో సమకూర్చగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలో రూ. 10 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించనున్న రెండుసీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలోని కూడలి ప్రాంతంలో వృద్ధులను కలిసి యోగక్షేములు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ఇప్పించాలని కొందరు మహిళలు కోరగా త్వరలో అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, మందడి రవీందర్ రెడ్డి, పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్, మంచిరాజు శరత్ చందర్, జెట్టి బాల మల్లయ్య, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గుత్త నరసింహారెడ్డి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, ఎండి రేహన్, గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేష్, ఎండి అక్రమ్, కొమ్ము శేఖర్, కోళ్ల రామకృష్ణ, నాయకులు తదితరులున్నారు.

వెండి గొడుగు బహూకరణ



నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల లింగ బసవేశ్వర స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన కొమ్మగోని రమాదేవి -మైపాల్ గౌడ్ దంపతులు స్వామి వారికి సుమారు 6 లక్షల విలువగల వెండి గొడుగును సోమవారం ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్‌సంధిగారి బస్వయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా చైర్మెన్‌మాట్లాడుతూ స్వామి ఆశీస్సులు రమాదేవి -మహిపాల్ గౌడ్ దంపతులకు ఎల్లవేళలా కలగాలని ఆశించారు. అనంతరం వారిని కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆలేటి బలరాం, ఆల్వా గోపాల్ రెడ్డి, వంటల శ్రీశైలం, నడికుడి వెంకటేష్, బురి శివలింగం గౌడ్, గోరుకంటి సుజాత, ఎక్స్ అఫీషియల్ మెంబర్ రామ్ సింగ్, ఆలయ పూజారి పుణ్యాసింగ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆలేటి రామకొండల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వా రామకృష్ణారెడ్డి, గ్రామస్తులు బద్దం అంజయ్య, తంతరపల్లి ప్రదీప్ గౌడ్, సంధిగారి చందు, మల్లేష్, గండురాజు, తదితరులు పాల్గొన్నారు.

327 యూనియన్ కార్మికుల పక్షపాతి



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

327 యూనియన్ కార్మికుల పక్షపాతి, నిరంతరం కార్మికుల కోసం శ్రమిస్తుంది అని ఐఎన్‌టిసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ అన్నారు. సోమవారం, యాదగిరిగుట్ట యాదాద్రి జిల్లా రిజనల్ ప్రెసిడెంట్ మోతుకూరి ఐలయ్య కుసంగి శ్రీనివాస్ అధ్యక్షతన విద్యుత్ శాఖ 327 యూనియన్ ఐ ఎన్ టి సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ నాయకత్వంలో ఎస్పీడీసీఎల్ నందు సొసైటీలో పనిచేస్తున్న సబ్ స్టేషన్ ఆపరేటర్స్, మీటర్ రీడర్స్ సుమారు వందమంది యూనియన్‌లో చేరారు. మీటర్ రీడర్స్ యాదాద్రి నాయకులు పక్కి శ్రీనివాస్, తమ్ముడి కిరణ్ సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన శ్రీధర్ 327 యూనియన్ కార్మికుల పక్షపాతి గా ఉంటూ నిరంతరం కార్మికుల కోసం పనిచేస్తుందని కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కొత్తగా చేరిన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు మడిపల్లి రమేష్, సురపంగ పాండు, రాష్ట్రవ్యాప్త 190 మంది సొసైటీ ఆపరేటర్స్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జి రమేష్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ సతీష్ రెడ్డి, గ్యార నర్సింగరావు, డివిజన్ ట్రెజరర్ రామచంద్రారెడ్డి, సబ్ డివిజన్ లీడర్ బాలరాజు, ఎస్పీడీసీఎల్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండలంలోని రాచకొండలో గల హజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఉర్సు ఉత్సవాల ప్రచార వాల్ పోస్టరను సోమవారం ఎంపీపీ గుత్తా ఉమాదేవీ మైనార్టీ సంఘం,కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రములో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్, నాయకులు ఉప్పల లింగస్వామి, జక్కిడి బాలరెడ్డి, బాలు నాయకు, మాజీ సర్పంచ్ కొనరెడ్డి నర్సింహా,, ఎండీ నహిమ షరీఫ్,జక్కిడి చంద్రారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,వార్డ్ సభ్యులు అడ్డు,ముస్తఫా ఖాన్, సురకంటి జనార్ధన్ రెడ్డి, ప్రముఖ సింగర్ పాశం రాములు, వృద్ధుల సంఘం అధ్యక్షులు పాశం ధర్మయ్య, ఉప్పల రాజయ్య, అబ్బు, రాచకొండ రవి నాయక్, జనగామ అంజయ్య, చిలివేరు గాలయ్య,జక్కిడి మల్లారెడ్డి, జక్కా భూషణ్, ఇమ్రాన్, బిక్షం, లాలు నాయక్, మహబూబయ మసీదు చైర్మెన్ ఎండీ యూసుఫ్, భూపని సంజీవ ఏపూరి గోపాల్, కట్ట లింగయ్య, ఎట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

మద్దెలమ్మ తల్లి దేవాలయ నూతన అధ్యక్షునిగా రాము



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పురపాలక కేంద్రంలోని మద్దెలమ్మ దేవి ఆలయ నూతన కార్యవర్గాన్ని సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తడక వెంకటేశం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడి సూరపల్లి రాము, ఉపాధ్యక్షుడి చింతకింది దామోదర్, ప్రధాన కార్యదర్శిగా కడివేరు రాము, సహాయ కార్యదర్శి సీతా రాజేందర్, కోశాధికారిగా తడక వెంకటేశం, ధర్మకర్తలు తడక అనిల్ మంత్రి రాములు వనం చంద్రశేఖర్ నామాలహరి గర్దాసు మహేష్ కస్తూరి సుజాత వేముల భ్రమరాంబ ఆటిపాముల లక్ష్మిని ఎన్నుకున్నారు ఈ సందర్బంగా నూతన కమిటీని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులు సీత శ్రీరాములు, అంకం మురళి, మాజీ ఎంపీపీ బడుగు దానయ్య అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్, కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు, కాంగ్రెస్ యువ నాయకులు తడక గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-బీబీనగర్

మండల పరిధిలోని బట్టుగూడెం, పాల్వాయిగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయలో విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంబ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొట్టోళ్ళ శ్యామ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు శ్యామ్‌గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అంబేపు బాలరాజు, పాల్వాయి మీనా రెడ్డి, రామసాని నివాస్ రెడ్డి, పాల్వా జనార్ధన్ రెడ్డి, బాతుక మధు యాదవ్, మహేందర్ రెడ్డి, ఉపేందర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులకు తొలగిన ఆటంకం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఎన్నో రోజులుగా ఆతృతగా ఎదురు చూస్తున్నా ఉపాధ్యాయ లోకానికి ఈ రోజు హైకోర్టు స్టే వేకేట్ తో ఆశలు చిగురించాయి. సోమవారం హైకోర్టులో మల్టీజోన్ 2 ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల కేసులో సుదీర్ఘ వాదనల అనంతరం స్టే వెకేట్ చేయటానికి న్యాయమూర్తి అంగీకరించారు. లోగడ ఇచ్చిన షెడ్యూల్ నే కొనసాగించి పదోన్నతులు కల్పించాలని అడ్వకేట్ రాంగోపాలరావు కోరారు. ఏదేమైనా మల్టీ జోన్ 2 పదోన్నతులకు పట్టిన గ్రహణం వీడినందుకు టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకత్వం అడ్వకేట్ జనరల్ ని కలిసి పదోన్నతుల పై ఉన్న కేసు పై స్టే వేకేట్ చేయడానికి చాలా కృషి చేసినందుకు నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశంలు ధన్యవాదాలు తెలిపారు. స్టే వేకేట్ అయినందున ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే నిలిచిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని విద్యాశాఖ అధికారులను టీఎస్‌యూటీఎఫ్ కోరింది.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఆపనగంటి పిచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం గ్రామ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి పిచ్చయ్య భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు అయిటిపాముల పెద్దలు, కార్యదర్శి నిమ్మల మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచబోయిన పరమేష్, గుంటోజు మధు చారి, ఆవనగంటి ప్రవీణ్, సాగర్ల సైదులు, ఆవనగంటి హరీష్, తదితరులు పాల్గన్నారు.

మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా మాధురి చంద్ర

నవతెలంగాణ-రాజాపేట

బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన బుల్లెట్ మాధురిచంద్ర నియమితులయ్యారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అమెను పలువురు మాధురిని అభినందించారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే సహించం

- ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

గ్రామంలో జరిగే ప్రభుత్వ పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెల్లంకి గ్రామంలోని 3 వ వార్డులో డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. పనులను నాణ్యతగా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోషిక కొండల్ రెడ్డి, కనుతాల భాస్కర్ రెడ్డి, దొమ్మటి లింగారెడ్డి, ఎడ్ల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గన్నారు.

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఊట్కూరి అశోక్ గౌడ్

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రానికి చెందిన ఊట్కూరి అశోక్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది.అశోక్ నియామకం పట్ల పలువురు అభినందించారు.

గొడకొండ్ల ఉరుసు (గంధం) కార్యక్రమంలో ... కేతావత్ బిల్యానాయక్



నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలపరిధిలో గల గొడకొండ్ల గ్రామంలోని 2వ హజ్రత్ జిందేషా మదార్ సాహెబ్ దర్గా షరీఫ్ కార్యక్రమంలో కేతావత్ బిల్యానాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముజఫర్ నాయిద్ బిల్యానాయక్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా బిల్యానాయక్ మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో అందరూ ఆనందంగా, సుఖంగా ,సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నకిరేకల్



2003-04 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థుల సమ్మేళనం సోమవారం స్థానిక ఏపీఎం విద్యాసంస్థల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత కందాల పాపి రెడ్డి, పోతుల వెంకట్ నారాయణ, సత్యనారాయణ, యాదవ రెడ్డి, నరసింహారెడ్డి, రాములు, బిక్షమాచారి, హైమావతి, పూర్వ విద్యార్థులు ముద్దం బాలరాజు, రేవంత్, శంకర్ గౌడ్, స్వాతి, శార్వాణి విష్ణు, మహేష్ రెడ్డి, నల్ల సతీష్, కొంగల మహేష్, శ్యామల దినేష్, గీత చారి, వరికుప్పల వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మూసీ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయాలి

- ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



మూసీఆయకట్టు పరిధిలోని రైతాంగానికి నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మూసీ ప్రాజెక్ట్ ఎస్ఈ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని ఆలగడప, రాయినిపాలెం, ముల్కలకాల్వలు మూసీఆయకట్టుపరిధిలోని తక్కెళ్ళపాడు, ఉట్లపల్లి,కాల్వపల్లితండా,కాల్వపల్లి, సుబ్బారెడ్డి గూడెం,ఆలగడప,రాయినిపాలెం, జాలువాయితండా, ముల్కాకా కాల్వ గ్రామాల రైతులు మూసీ కాల్వకింద 3000 ఎకరాల వరకు పంటపొలాలు సాగు చేశారని పేర్కొన్నారు.మూసీ నీటి మీదనే ఆధారపడి ఉండడంతో నీళ్ల రాక భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు, బావులు ఎండిపోవడంతో పొట్ట దశలో ఉన్న వరి పంట ఎండిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. మూసి ప్రాజెక్టు ద్వారా వారం రోజులపాటు నీరు విడుదల చేస్తే రైతాంగం వేసిన పంట చేతికి వస్తుందని స్పష్టం చేశారు.వేసవికాలం సమీపిస్తుండడంతో సూర్యాపేట, మిర్యాలగూడ మూసి ఆయకట్టు గ్రామాలలోని పశువులకు కూడా నీరు లభ్యత ఉంటుందన్నారు. వెంటనే ప్రభుత్వము మూసీ ప్రాజెక్ట్ అధికారులు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.అనంతరం మూసీ ప్రాజెక్ట్ ఎస్ఈకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరంవెంకట్‌రెడ్డి, మూసీ ఆయకట్టు గ్రామాల రైతులు, గజ్జల జయమ్మ,కోటిరెడ్డి, ముత్తయ్యగౌడ్,జెట్టి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్‌కు ఇంటర్ అర్హత పెట్టడాన్ని ప్రభుత్వం ఉపసహరించుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సుదీర్ఘకాలం పాటు పని చేస్తున్న అంగన్‌వాడీ హెల్పర్లకు గతంలో ఉన్న 10వ, తరగతి అర్హతను తీసివేసి ఇంటర్ అర్హత పెట్టడం వల్ల వందలాది మంది హెల్పర్స్ ప్రమోషన్లో అర్హతను కోల్పోతున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు.సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంల్లో కలెక్టర్ ఎస్ వెంకట్రావుకు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 70వేలమంది అంగన్‌వాడీ ఉద్యోగులు ఉన్నారన్నారు. అందులో సగం మంది హెల్పర్స్ పని చేస్తున్నారని, అతి తక్కువవేతనంతో కేంద్రాలలో ఎక్కువ పని చేస్తున్నా కానీ ప్రభుత్వం హెల్పర్ల పట్ల సవతి తల్లి ప్రేమ చూపడం అన్యాయమన్నారు.ఇటీవల కాలంలో ప్రభుత్వం 9వేలమంది నీ మినీ అంగనీ వాడి టీచర్లు గా భర్తీ చేయాలని నిర్ణయం తీసుకుందని ఇప్పటికే ఆరోజు ఉన్న విద్య అర్హత పదవ తరగతి టీచర్లకు ఉందని ఇప్పుడు కొత్తగా ఇంటర్ అర్హత అని ప్రకటించడం హెల్పర్లకు అన్యాయం చేయడమే తప్ప మరొకటి కాదన్నారు.టీచర్లకు ప్రభుత్వం అదనపు పనులు ఇచ్చినప్పుడు కేంద్రాలను నడిపి పిల్లల భద్రత కాపాడింది హెల్పర్లే నని,అంతేకాకుండా ఉదయము పసి పిల్లలను ఇంటి దగ్గర నుండి అంగన్‌వాడీ కేంద్రాలకు తీసుకొచ్చి తెలియనివయస్సులో పిల్లలు చేసే పనులకు తల్లులు వలే చూసేది ఆయాలేనని తెలిపారు.కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ఇతర అనేక రాష్ట్రాలలో లాగానే ప్రమోషన్‌లో పదవ తరగతి అర్హత మాత్రమే పెట్టాలని డిమాండ్ చేశారు.మన రాష్ట్రంలో నాలుగు వేల మంది మినీ అంగన్‌వాడి టీచర్లకు పదవ తరగతి వరకూ ఉంటే చాలునని ప్రమోషన్ కల్పించి వారికి న్యాయం రాష్ట్ర ప్రభుత్వం చేసిందని ఇప్పుడు కూడ పదవ తరగతి చదువుకున్న హెల్పర్లకు టీచర్లగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మీ మాట్లాడుతూ వేసవి సెలవులు ఇవ్వాలని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని హెల్పర్లకు కనీస వేతనాలు రూ.26వేలివ్వాలని కోరారు.సంవత్సరానికి రెండు జతల కాటన్ దుస్తులు, వంటసామగ్రి, పండుగ అలవెన్సులు, ఆరోగ్యబీమా, ఉద్యోగ భద్రత, అధికార, రాజకీయా వేధింపులు అరికట్టాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కాభవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ బి.విజయలక్ష్మీ, దుర్గా, త్రివేణి, నాగమణి, సౌజన్య, ప్రభావతి, గుగులోత్ బుజ్జి, ఎం.దుర్గమ్మ లక్ష్మమ్మ, రాములమ్మ, మట్టమ్మ , సుగుణ, అంసిలి తదితరులు పాల్గొన్నారు.

రానున్న పార్లమెంటు ఎన్నికలపై దృష్టి



- నియోజకవర్గాల వారీగా సమీక్షలు
- పార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగిరాము , నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లి రామరాజు యాదవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

రానున్న పార్లమెంట్ ఎన్నికలపై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ దృష్టి పెట్టినట్టు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము నల్గొండ నియోజకవర్గం ఇన్చార్జి పిల్లి రామరాజు యాదవ్ తెలిపారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ ఎన్నికలలో భాగంగా వివిధ నియోజకవర్గాల సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేసినట్టు తెలిపారు. ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేస్తామన్నారు. ప్రజల మద్దతుతో పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీయూసీసీ జిల్లా కన్వీనర్. ఎండి జలీల్, ఏఐఏఎంఎస్ జిల్లా నాయకురాలు. పద్మ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా నాయకులు గంట సుధాకర్, సైదులు, ఏఐఎస్బి రాష్ట్ర సహాయ కార్యదర్శి. ఎద్దు ప్రవీణ్ కుమార్, దొనకొండ వెంకన్న, గణేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజం స్థాపన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-చండూరు



సమ సమాజన స్థాపనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ ఎంఎల్ రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి జక్కుల నరసింహ అన్నారు. సోమవారం టిఆర్ఎస్వి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకటరెడ్డి తన తల్లి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు పేదల పక్షాన పోరాడిది కమ్యూనిస్టులు అని ప్రజలు గుర్తుంచుకో వాలన్నారు. మునుగోడు గడ్డ అంటేనే కమ్యూనిస్టుల అడ్డగా మళ్లీ చరిత్రను పునరావతం చేసే విధంగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తగా ఉండాలన్నారు. కమ్యూనిస్టు తమ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు గడ్డం రాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, కౌన్సిల్ సభ్యులు నల్పరాజు రామలింగయ్య, నల్పరాజు సతీష్,పాటల వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న, ఆచారి, ప్రజాసంఘాల నాయకులు కావలి యాదగిరి, బరిగేల వెంకటేష్, లింగారెడ్డి పాల్గొన్నారు.

నూతన దుకాణాలను ప్రారంభించిన వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వంశీకృష్ణ స్టీల్ ప్యాలెస్ గౌతమ్ మొబైల్స్ దుకాణాలను సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుకాణ యజమానులు పాల్గొన్నారు.

రూ.125 కోట్లా 78 లక్షలతో మున్సిపల్ బడ్జెట్

- పన్నుల వసూళ్లతో ఆదాయం పెంచుకోవడంపై దృష్టి
- ఆమోదించిన సభ్యులు
- పాఠశాలలను బలోపేతం చేయాలి
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి





నవతెలంగాణ -నల్లగొండ టౌన్

నల్లగొండ మున్సిపల్ 2024-25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గతేడాదికన్నా దాదాపు రూ.కోటి ఆదాయం అదనంగా వస్తుందని అంచనా వేస్తూ రూ. 125 కోట్లా 78 లక్షలతో అంచనా బడ్జెట్‌ను రూపొందించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బడ్జెట్ ముఖ్యప్రతిని చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి ప్రవేశపెట్టారు. 2023-24 సంవత్స రంలో రూ.52 కోట్లా 44 లక్షలు బడ్జెట్ ప్రవేశపెట్టగా వచ్చే ఆర్థిక సంవత్సరం రూ. 125 కోట్ల 78 లక్షలతో బడ్జెట్‌ను రూపొందించారు. గతంలో కన్నా పన్నుల రూపంలో ఎక్కువ ఆదాయం వస్తుందని చూపించారు. అంటే సాధారణ పన్నులతో పాటు మొండిబకాయిల వసూళ్లపై మున్సిపల్ దృష్టి సారించబోతున్నట్లు స్పష్టమవుతోంది. పన్నులతోపాటు అద్దె ఆదాయం రూపంలో పెద్దఎత్తున బకాయిలు ఉండగా వాటి వసూళ్లకు ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్‌ను పెంచుకున్నట్టు స్పష్టమవుతోంది. ప్రస్తుత సంవత్సరం ముగిసేనాటికి రూ.704.85 లక్షలు కోట్లు మిగులు బడ్జెట్ ఉండనుందని, ఈ బడ్జెట్ ప్రస్తుత అంచనా బడ్జెట్ రూ.11873.55 కోట్లు కలిపి రూ.12578.40 లక్షలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అదేవిధంగా ఈ ఏడాది ఖర్చులను అంచనా వేయగా రూ.5212.04 లక్షలు ఖర్చుగా చూయిస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ.772.83 లక్షలు కోట్ల మిగులు చూపించారు.

పన్నుల రూపంలో....

పన్నుల వసూలు ద్వారా ఆదాయం పెంచుకోవడంపై దృష్టి సారించారు. పన్నుల రూపంలో రూ.2750.00 లక్షలు ఆదాయం వస్తుందని, అద్దెల రూపంలో రూ.5.00 లక్షలు , పారిశుధ్య విభాగం ద్వారా రూ.60.00 లక్షలు , టౌన్‌ప్లానింగ్ ద్వారా రూ.1600.00 లక్షలు , ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ.60.00 లక్షలు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. టౌన్‌ప్లానింగ్ ఆదాయంపై ఈ ఏడాది పెద్దగానే ఆశలు పెట్టుకున్నారు. గతేడాది బడ్జెట్‌లో టౌన్ ప్లానింగ్ ద్వారా రూ.200.00 లక్షలు అంచనా వేయగా ఈఏడాది అదనంగా ఆదాయం వస్తుందని అంచనా వేశారు. బడ్జెట్‌ను అన్ని పార్టీల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

పాఠశాలలను బలోపేతం చేయాలి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

మున్సిపాలిటీ పరిధిలో 24 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, అందులో నాలుగు పాఠశాలలో మాత్రమే ఎక్కువ మంది విద్యార్థులు చదువుతున్నారని మిగతా 20 పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువైందని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు, పరిరక్షణ బాధ్యతగా తీసుకొని వెనుకబడిన పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు అభివృద్ధిపై సభ్యులంతా దృష్టి సారించాలని, వచ్చే ఏడాదికాలం అందరికీ చాలా ముఖ్యమైనదని, ఈ ఏడాది చక్కగా పనులు చేసుకుంటే వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లవచ్చని అన్నారు. సభ్యులు సూచించిన అన్ని సమస్యలను నోట్ చేసుకున్నామని, వాటన్నింటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఉన్నతంగా బడ్జెట్‌ను రూపొందించారన్నారు. నాలుగేళ్లుగా అభివృద్ధికి దూరం గా ఉన్న కాలనీలు, మురికివాడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాద్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సమస్యలపై గళ మెత్తిన కౌన్సిల్ సభ్యులు....

నల్లగొండ పురపాలిక సమస్యలపై పార్టీలకతీతంగా సభ్యులు గళమె త్తారు. వార్డు సమస్యలతో పాటు అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. పలువురు సభ్యులు వార్డుల్లో నెలకొన్న సమస్యలు వివరించారు. నల్లగొండ పట్టణంలోని హిందూపూర్ శ్మశాన వాటిక నిర్మాణంలో అవినీతి జరిగిందని వెంటనే విచారణ చేపట్టాలని అవార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ పేర్కొన్నారు.

అందరికీ మాట్లాడే స్వేచ్ఛ: చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

సభ్యులు లేవనెత్తిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని వాటిని పరిష్కరిస్తామని చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇది వరకు సభ్యులకు మాట్లాడే అవకాశం ఉండకపోయేదని, స్వేచ్ఛా పాలనలో సభ్యులంతా తమ సమస్యలను నిర్భయంగా చెప్పుకుంటున్నారని, ఇదే మార్పు అని చెప్పారు. గతంలో అభివృద్ధి పేరు చెప్పుకుని కాలనీలను పూర్తిగా విస్మరించారని ఇప్పుడు ఆ కాలనీలన్నీ అభివద్ధి చేసుకుందామని, పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని కోరారు.

ప్రజా ఉద్యమాల్లో పనిచేయాలి

- రైతు సంఘం నాయకులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



తిరిగి ప్రజా ఉద్యమంలో పనిచేయాలని మండలంలోని కురుమ కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ సీపీఐ(ఎం) నాయకులు కొమ్ము మల్లేశం ను రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం కోరారు.10 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి ఇటీవల ఇంటికి వచ్చిన కొమ్ము మల్లేశం ను సోమవారం ఆయన కురుమ కొత్తగూడెం గ్రామంలోని మల్లేశం ఇంటి వద్ద ఎర్ర టీ షర్టు అందజేసి పలకరించారు. తిరిగి) అనుబంధ ప్రజా సంఘాల్లో చేరి ప్రజా ఉద్యమాల్లో పనిచేయాలని సూచించారు.ప్రజా ఉద్యమాల్లో తను చేసిన సేవలను ఇప్పటికీ గర్తుంచుకున్నందుకు పార్టీకి, బండ శ్రీశైలానికి కొమ్ము మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.కొమ్ము మల్లేశం గతంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకునిగా ప్రజా నాట్య మండలి కళాకారునిగా మండలంలో పనిచేశారు. అతని భార్య కొమ్ము నిర్మల 2013 కంకణాల కూడా ఎంపీటీసీగా ఎంపికయ్యారు.భార్య హత్య కేసులో 10 సంవత్సరాలు జైలు జీవితం గడిపారు.శిక్ష కాలంలోనూ జైలు శాఖ ఆధ్వర్యంలో దేవరకొండలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ లో క్యాషియర్ గా శిక్షకాలం పూర్తి కావడంతో ఇటీవలే ఇంటికి వచ్చారు.

మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి



- సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తామని గద్దెను ఎక్కినా బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర చట్ట భద్రత కోసం పోరాడుతున్న రైతులను కాల్చి చంపుతున్నా మోడీ కీ తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం చేసున్న దమన కాండను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పిస్తానని గతంలో పార్లమెంటు సాక్షిగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని రాజధానికి తరలివస్తున్న రైతులను అడ్డుకునేందుకు సరిహద్దుల్లో పార మిలిటరీని ఏర్పాటు చేసి ముళ్లకంచెలు పెట్టి 25 ఏండ్ల యువ రైతు శుభకరన్ సింగ్ ని పొట్టన పెట్టుకుందని ఆరోపించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రైతు సమస్యలు పరిష్కరించాకుండా రైతు ఉద్యమాని ఉగ్రవాదులు గా, దేశ దోహులుగా మోడీ ప్రభుత్వం చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు, ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శి లు పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు పబ్బు విరస్వామి,గురిజ రామచంద్రం,బోడుపల్లి వెంకట్ రమణ, బోల్లగిరి నర్సింహా,టి. వెంకటేశ్వర్ల, బంటు వెంకటేశ్వర్ల, నల్పరాజు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు రూ.6వేల పింఛన్ హామీని వెంటనే నెరవేర్చాలి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



వికలాంగులకు రూ.6వేల పింఛన్ హామీని వెంటనే నెరవేర్చాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాశ్ కోరారు. ఆ వేదిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని రెడ్డి నాయక్ తండాలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగుల పెన్షన్ రూ..6000 ఈ హామీను వెంటనే నెరవేరించాలనీ, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. తీవ్రవైకల్యంతో బాధపడుతున్న వికలాంగుల సహాయకులకు రూ. 20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి జిల్లా నాయకులు ఇస్లావత్ లింగా నాయక్ , కే అనసూయ, కే లింగ నాయక్, శివయ్య భీ లింగం, గుగులోత్ హీరాలాల్, జయమ్మ, భూక్య ఈరమ్మ, భూక్య రావుజి పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటయ్య



నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని నెల్వలపల్లి గ్రామ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు దాసరి వెంకటయ్య సుగుణ గార్ల కుమార్తె నవ్య , కుమారుడు శివ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి హాజరై చిరంజీవులను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో నెల్వలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుర్నెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్,తీదేడు పి.ఏ.సి.యస్ తిరుమణి పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల కృష్ణ యాదవ్,రమావత్ మాంత్య నాయక్, అంగోతు రవి,దస్రు నాయక్,కడారి మల్లయ్య,నక్క లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతు మరణానికి మోదీ ప్రభుత్వం బాధ్యత వహించాలి

నవతెలంగాణ-నకిరేకల్



కనీస మద్దతు ధర చట్టం కోసం ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసుల దాడిలో శుభ కరణ్ సింగ్ రైతు మరణానికి బీజేపీ బాధ్యత వహించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతుల పై పోలీసుల దాడిని ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించలేని బీజేపీ ప్రభుత్వం రైతులను చంపడం దుర్మార్గపు చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతంగంపై కాల్పులు జరిపి రైతులను పొట్టన పెట్టుకున్న బిజెపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పోలీస్ కాల్పుల్లో మరణించిన శుభ కరణ్ సింగ్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి పోలీసు కాల్పుల్లో క్షేతగాత్రులైన రైతు కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులపై కాల్పులు జరిపిన పోలీసులను తక్షణమే గుర్తించి వారిని ఉద్యోగం నుండి తొలగించాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వం పై ఉందన్నారు.

నల్లగొండ ఎంపీ స్థానాన్ని బీసీలకు కేటాయించాలి

మిర్యాలగూడ: త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నల్గొండ ఎంపీ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని బీసీ సంక్షేమ రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఈ మెయిల్ ద్వారా లేఖ పంపినట్టు సోమవారం తెలిపారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని గెలుపు గుర్రాల పేరిట ధనికులకు,అగ్రకులాల వారికే ఎక్కువ అసెంబ్లీ టికెట్లు కేటాయించర న్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలను విస్మరించారని ఆరోపించారు.నల్గొండ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీకి కూడా ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని పేర్కొన్నారు.గెలిచే సీట్లను ఒదిలి ఓడిపోయే దగ్గర బీసీలకు టికెట్లు ఇస్తారన్నారు.బీసీలను రాజకీయ పార్టీల అధినేతలు రాజకీయ పాలేర్లుగా చూస్తున్నారే తప్ప రాజ్యాధికారంలో మాత్రం భాగస్వామ్యం కల్పించడం లేదని ఆరోపించారు.దేశంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలు ఉన్న చట్టసభల్లో మాత్రం ప్రాధాన్యం దక్కడం లేదన్నారు.బీసీలకు రాజకీయంగా న్యాయం చేయని పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.నిజంగా కాంగ్రెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 9 పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని కోరారు.

డ్రయినేజీపైపులకు కనెక్షన్ ఇచ్చుకోవాలి

దేవరకొండ: దేవరకొండ పట్టణంలోని 5, 8,10, 11,12, 20 వార్డులలో నూతనంగా నిర్మించిన డ్రయినేజీపైపులకు ఇంటి యాజమానులు కనెక్షన్లు ఇచ్చుకోవాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్‌రెడ్డి తెలిపారు. ప్రజల ఆరోగ్యం మెరుగ్గా ఉండాలని కోట్ల రూపాయల ఖర్చుతో భూగర్భ డ్రయినేజీనిర్మాణం, సివరేంజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం చేశామన్నారు. కొంతమంది ఇంటి యజమానులు డ్రయినేజీకి కనెక్షన్ ఇచ్చుకోకపోవడం వల్ల వ్యర్థాలను బయటకు వదులుతున్నందున ఆ ప్రాంతం అంతా దుర్గంధం రావడం, అనారోగ్యకరం ఏర్పడుతుందన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేసిన ఉపయోగంలోకి రాకుండా పోతుందన్నారు.కావున వారం రోజులలో డ్రయినేజీకి కనెక్షన్ ఇచ్చుకోవాలని, లేనిచో ఆ ఇంటి నల్లా కనెక్షన్ తొలగించాల్సి వస్తుందన్నారు.

విపుల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పొంగులేటి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన యుడు వేముల విపుల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొనీ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనను కలిసిన విపుల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో ఆయనకు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

స్వపరిపాలనా దినోత్సవం

చిట్యాలటౌన్: మండలంలోని సుంకనపల్లి యుపిఎస్ పాఠశాలలో సోమవారం స్వపరి పాలనాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈ చంద్రయ్య ఉపాధ్యాయులు ఎన్ శాంత కుమారి, జి శ్రావణి ,రాధిక తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి
మంగళవారం | ఫిబ్రవరి 27, 2024 | www.navatelangana.com

ఎంపీడీవోకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యాదగిరిగుట్ట ఎంపీడీవో గా విధులు నిర్వర్తించి, సేవలందించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి కి ఎంపీపీ చీర శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తోటకూరి అనురాధ, ఎంపీటీసీలు రేపాక మౌనిక, ఎర్ర పోచయ్య, కోక్కలకొండ అరుణ, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ యాకూబ్, మాజీ సర్పంచ్ లు భీమగాని రాములు, మొగిలిపాక తిరుమల రమేష్, తెల్జురి శ్రీశైలం, తోటకూరి బీరయ్య, కానుగు కవిత బాలరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వేసవి కాలంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు అన్నారు సోమవారం తన కార్యాలయం నందు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు, ఎంపీటీసీలకు , కాంగ్రెస్ కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో నీటి ఎద్దడి ఏర్పడినట్లయితే వెంటనే తమ దృష్టికి,ఆయా గ్రామాల్లో పని చేస్తున్నపంచాయతీ కార్యదర్శులకు దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు రాణి రాజు, సుమలత భాస్కర్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మంగ్యానాయక్, ఇస్లావత్ శంకర్‌నాయక్, లాలూనాయక్, రవి, సుక్యా నాయక్, సేవనాయక్ పాల్గొన్నారు.

పిల్లల్లో పౌష్టికాహారం లోపం లేకుండా చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



పిల్లల్లో పౌష్టికాహారం లోపం నివారణకు పటిష్టచర్యలు చేపట్టాలని వైద్య, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిల్లల పౌష్టికాహారలోపం,వయస్సుకు తగ్గ బరువు అలాగే తగిన ఎత్తుపై అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఎఎం,ఎంఎఎం సమావేశంలో ఆయన మాట్లాడారు.రేపటి నుండి పక్కా ప్రణాళిక మేరకు గ్రామ, మండల, పట్టణాల్లో పౌష్టిక ఆహార లోపంతో ఉన్న పిల్లకు మెరుగైన వైద్యం, నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. పిల్లలు వివిధ రకాల ఆరోగ్య కారణాలు, పౌష్టికాహార లోపతో ఇబ్బందులు పడుతున్న పిల్లలను గుర్తించి ఎన్ఆర్‌సీలో అడ్మిట్ చేసి పూర్తిగా ఆరోగ్య వంతులు, పూర్తిస్థాయి సంపూర్ణ బరువు ఉండేలా ఆసుపత్రుల్లో సేవలందించాలని సూచించారు.ముఖ్యంగా ఆరు నెలల పిల్లల నుండి 5 సంవత్సరాల పిల్లలకు మెరుగైన సేవాలందలని,ప్రతి అంగన్వాడీ కేంద్రాలను పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో 776 పిల్లలను గుర్తించాలమని అలాగే జిల్లాలో ఉన్న ఏరియా ఆసుప్రతులతో నిరంతర సేవలతో పాటు ప్రతి పీహెచ్‌సీలలో మంగళవారం పిల్లలకు వైద్య సేవాలందాలని పేర్కొన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం ద్వారా బాలింతలకు మంచి పౌష్టికాహారం అందే దిశగా సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు.తదుపరి మండలాల్లో గల 17 పీహెచ్‌సీల పరిధిలో సబ్ సెంటర్లు చేపట్టుటకు త్వరిత గతిన చర్యలు చేపట్టాలని నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాలు ఉంటే అందుబాటులోకి తేవాలని సూచించారు. సబ్ సెంటర్ల ఏర్పాటు స్థల గుర్తింపుకై తహశీల్దార్లు ప్రత్యేక కృషి చేయాలని అలాగే రెండు చోట్ల స్థలాలు ఉంటే సంబంధిత తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మెడికల్ అధికారులు స్థల పరిశీలన చేసి నివేదికలు అందచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పీసీఈఓ అప్పారావు, డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్‌రాజు, డీఎంహెచ్వో డా.కోటాచలం, ఏరియాస్పత్రి పర్యవేక్షకులు డా.మురళీధర్‌రెడ్డి, డీఐఓ వెంకటరమణ, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణలో రైల్వేస్టేషన్ల ఆధునీకరణ చేపట్టడం హర్షదాయకమని, అధేవిధంగా ప్రయాణికులకు కూడా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ కోరారు. దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల ఆధునికరణకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా సోమవారం ప్రారంభించారు. నల్గొండ రైల్వే స్టేషన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రధాని మోడీ వర్చువల్ గా ప్రారంభించిన కార్యక్రమాన్ని తిలకించి మాట్లాడారు. రైల్వే స్టేషన్లలో సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు అన్ని వసతులను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా ప్రజల తరఫున కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోనే 554 రైల్వేస్టేషన్లను పునర్నిర్మించే ప్రక్రియను ప్రారంభించారని, దేశవ్యాప్తంగా రైల్వే సెక్టార్ ను బ్రహ్మాండమైన అభివృద్ధి వైపు తీసుకు వెళుతున్నారన్నారు. కార్యక్రమంలో సీడీఎమ్ ప్రదీప్ కుమార్, పీడబ్ల్యూఐ రామభద్రరావు, స్టేషన్ మేనేజర్ సుధాకర్ బాబు, కమర్షియల్ సూపరింటెండెంట్ దేవ్ సింగ్, బీజేపీ నాయకులు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, పోతెపాక సాంబయ్య, యాదగిరి చారి, పోతెపాక లింగస్వామి తదితరులున్నారు.

సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలి

- రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు వెంటనే నీటిని విడుదల చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సంఘం కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలోని హుజూర్‌నగర్, కోదాడ, మునగాల ప్రాంతాలలో లక్షా50 వేల ఎకరాలకు పైగా వరి పంటలు సాగు చేసుకున్నారని తెలిపారు. ఎండల తీవ్రత వల్ల భూగర్భజలాలు అడగండి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.వేసిన పంటలన్నీ పొట్ట దశలో ఉన్నందున సాగు తీవ్రత చాలా ఉందన్నారు. ఇప్పటికే రైతులు ఎకరానికి 30 వేలపైన పెట్టుబడి పెట్టారన్నారు. రైతుల బాధలను దృష్టిలో ఉంచుకొని వెంటనే సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి, పల్లెవెంకట్‌రెడ్డి, కొప్పుల రజిత,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేవరంవెంకటరెడ్డి ,మందడి రాంరెడ్డి, దుగ్గి బ్రహ్మం, ఉప్పలయ్య సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పనిచేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. నల్గొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా ఆధ్వర్యంలో మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతి గడపకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలనీ ప్రజలకి వివరించి గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పని చేయాలనీ పిలుపునిచ్చారు. అధ్యక్షులు రాజారమేష్, పార్లమెంట్ ఇంచార్జి రాంసింగ్, మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్న 2 గ్యారంటీ పథకాలు, అదేవిధంగా అమలు చేయబోయే మిగతా 4గ్యారంటీ పథకాలను గూర్చి ప్రజలకి వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ, వార్ రూమ్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, పార్లమెంట్ ఇంచార్జ్ రామ్ సింగ్, నల్గొండ పట్టణ అధ్యక్షులు గాలి నాగరాజు, నల్గొండ మండలం అధ్యక్షులు కొప్పు నవీన్ గౌడ్, టౌన్ జనరల్ సెక్రటరీ మంచికంటి సిద్దార్థ, శంకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ సెక్రటరీ వంశీ, నందిని, అజరుద్దీన్, ఇర్ఫాన్, రబ్బానీ, బాసీత్, దాసరి విజయ్, గౌని నరేష్, పవన్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ సుల్తాన్, ఎన్ ఎస్ యు ఐ అసెంబ్లీ అధ్యక్షులు సాయిరాం, ఇంతియాజ్, వినయ్, కదారి లోహిత్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులను తీర్చాలి

నవతెలంగాణ-పాలకవీడు



మండల సర్వసభ్య సమావేశం సోమవారం భూక్య గోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల మహాత్మా గాంధీ ఉపాధి హామీ ద్వారా మండలంలోని పేదలకు వందరోజుల పని దినాలతో పాటు, ప్రత్యేక పని దినాలు కల్పించాలని సూచించారు. మండలంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రతి ఒక్క అధికారి నిబద్ధతతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి శత్రు నాయక్ మాట్లాడుతూ 107 మంది పదవ తరగతి విద్యార్థులకు నేరేడుచర్ల లైన్స్ క్లబ్, దాతల సహకారంతో ఉదయం, మధ్యాహ్నం అల్పాహారం అందిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. వైద్యాధికారి సదా శ్రీనివాస్ మాట్లాడుతూ 1995 సంవత్సరం నుండి పల్స్ పోలో కార్యక్రమం చేపడుతున్నట్లు,జీరో నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు అందిస్తున్నామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతుల కల్పనకు, ప్రతిపాదనలు తనకు అందజేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ద్వారా మౌలిక వసతులకు కృషి ఎంపీపీ తెలిపారు . స్థానిక పశువుల వైద్యశాలకు ఉత్తంకుమార్ రెడ్డి ఎంపీగా ఉండగా ఐదు లక్షలు, మాజీ ఎమ్మెల్యే శానంపూడి ద్వారా 5 లక్షల మంజూరైన మరమ్మత్తు పనులు ఎందుకు చేపట్టలేదని ఎంపీపీ అధికారుల నుంచి వివరణ కోరారు. త్వరలోనే ధరణి పోర్టల్ లో మార్పులు చేర్పులు జరగనున్నట్లు సమాచారం ఉందని, నిబంధనల మేరకు రైతుల సమస్యలు పరిష్కరిస్తామని తహసిల్దార్ శ్రీదేవి సభకు తెలిపారు. మండల వ్యవసాయ శాఖ ఇన్చార్జి అధికారి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం ద్వారా(రైతుబంధు) మూడు ఎకరాల వరకు డబ్బులు పడ్డాయని, మూడున్నర ఎకరాల రైతులకు కొంతమందికి రైతులకు డబ్బులు అందాయని తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోనే గుడు గుంట్ల పాలెం గ్రామంలోని రైతు వేదికను వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తు చేశారు. పీఎం కిసాన్ ద్వారా రైతుల అందిస్తున్న 2000 రూపాయల నుండి, మూడు వేలకు పెంచినట్లు ఈ నెలాఖరులోగా రైతులకు అంతే అవకాశం ఉందన్నారు. విద్యుత్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నియోజకవర్గంలోనే 88 శాతం కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును, 3728 సర్వీసులకు అందిస్తున్నట్లు తెలిపారు. గత జిల్లా పరిషత్ సమావేశంలో మహంకాళి గూడెం ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటుకు రెండు లక్షల రూపాయలు మంజూరు మంజూరయ్యాయని,విద్యుత్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఎంపీపీ అధికారులను కోరారు. సమావేశానికి ఆర్టీసీ, ఎక్సైజ్, ఆర్ అండ్ బి, ఎస్ ఎస్పి అధికారులు రాలేదని వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఎంపీపీ భూక్య గోపాల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జి లక్ష్మి, వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్రావు, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీటీసీలు మీసాల ఉపేందర్, కవిత నిమానాయక్, దొంగల వెంకటయ్య, కో ఆప్షన్ నెంబర్ వాజిద్ మండలంలోని పలు శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

నీటి కొరత రాకుండా చూడండి

- ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

వేసవిలో నీటి కొరత లేకుండా చూడాలని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి సూచించారు. సోమవారం చౌటుప్పల్ మండలం పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వచ్చే మూడు నెలలు ఎండాకాలం కాబట్టి గ్రామాలలో నీటి కొరత,కరెంటు సమస్యలు లేకుండా చూడాలని కార్యదర్శులకు స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు.ఎక్కడైనా గ్రామంలో నీటి కొరత కరెంటు సమస్యలు ఉంటే రేపటి సాయంత్రం వరకు ఎంపీడీవో కు సంప్రదించాలన్నారు. గ్రామాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయా పోస్టులు, రేషన్ షాప్ డీలర్లను భర్తీ చేసేటట్టు ఉన్నత అధికారులతో మాట్లాడాలని సూచించారు. బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించాలని వినకపోతే కేసు నమోదు చేసి బైండోవర్ చేయించాలని ఎక్సైజ్ అధికారులకు చెప్పారు. మల్కాపురం ఎంపిటిసి చిట్టెంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ హైవే హైవేకు ఆనుకొని ఉన్న కాలువను కబ్జా చేసి ప్లాట్లుగా మార్చి అమ్ముతున్నారని అధికారుల దృష్టికి తీసుకుపోతే అన్ని పర్మిషన్లు ఉన్నాయని చెబుతున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి ,వైసీపీ ఉప్పు భద్రయ్య, తహసిల్దార్ హరికృష్ణ ఎంపీడీవో సందీప్ కుమార్ ,ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నేటి యువత పాలకవర్గాలపై ఉద్యమించాలని ఏఐవైఎఫ్ మాజీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం కృష్ణ కోరారు.దేశ పాలకుల విధానాలు -నేటి యువత కర్తవ్యం అనే అంశంపై ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 28న వరంగల్ లో జరిగే యువజన రాష్ట్ర సమ్మేళనం వాల్ పోస్టర్లను సోమవారం యాదగిరిగుట్ట లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో యువత ఎక్కువగా ఉందని ప్రపంచంలో 186 కోట్ల మంది యువజనలు ఉంటే అందులో 28 శాతం భారతీయులే ఉన్నారన్నారు. నవనవలాడుతున్న యువజన దేశం భారత్ అన్నారు.ఏ దేశానికి లేనంత యువ సంపద మనకున్నప్పటికీ ఉత్తేజం ఉత్సాహం కరువయ్యాయని, పాలకుల వినాశక విద్యా విధానాల కారణంగానే 30 శాతం మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవన్నారు పాలకులు ఎన్నికల ప్రచారంలో ఉద్యోగాలు కల్పిస్తామని ఉపాధి అవకాశాలు హామీలు ఇచ్చి మర్చిపోతున్నారన్నారు.ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ రైతు సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య . సీపీఐ మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్ గోపగాని రాజు పేరబోయిన బంగారు ఏఐవైఎఫ్ నాయకులు కంబాల వెంకటేష్ ,అనంతుల నరసింహ ,తోటకూర శేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత

- దైద రవీందర్

నవతెలంగాణ-కేతపల్లి

ఆధ్యాత్మికతతో ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ అన్నారు. కేతపల్లి మండలం లోని భీమవరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ. లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య కళ్యాణ సందర్భంగా సోమవారం బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బడుగుల మురళి, భీమవరం ఎంపీటీసీ రవీందర్, మాజీ సర్పంచ్ బడుగుల కవిత నరేందర్ యాదవ్ బడుగుల చంద్రశేఖర్, భీమారం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు బచ్చయ్య జగన్ గద్దం బచ్చయ్య కలంకార్ల పెద్ద నాగయ్య మట్టపల్లి వీరయ్య లక్ష్మణ్ బాలరాజు బాలకృష్ణ కోటేష్ ఉత్తర్ల బాబు జగదీష్ లచ్చాబు చంద్రశేఖర్ మట్టపల్లి లింగయ్య అనిల్ దాసరి సైదులు శంకరయ్య కంపసాటి కృష్ణయ్య సౌడం రామకృష్ణ మరియు తిరుపతమ్మ స్వాములు పాల్గొన్నారు.

కోదాడ పీఏసీఎస్ చైర్మెన్‌గా ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ పీఏసీఎస్ చైర్మెన్‌గా ఓరుగంటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఎన్నికయ్యారు.పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో డీసీఓఎస్ పద్మ, అసిస్టెంట్ రిజిస్ట్రర్ వి.ఇందిర, కే.పద్మజ, సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.మొదటగా నామినేషన్ల ప్రక్రియ నిర్వహించారు.ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి ఒకటే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించారు.అనంతరం పలువురు నాయకులు డైరెక్టర్లు బంధువులు పూలమాలలు, బోకేలతో ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, ఎర్రవరం పీఏసీఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటిరామారావు, అవుదొడ్డ ధనమూర్తి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, పాక్స్ వైస్‌చైర్మెన్ బుడిగం నరేష్‌కుమార్, కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్,సీఈవో మందా వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కమతం వెంకటయ్య, గుండపునేని ప్రభాకర్‌రావు, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, సాధినేనిఅప్పారావు,పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన చింతపల్లి అనుష,ఎర్రగోని మానస,బాతరాజు స్వాతి ,పిట్టల వనిత,పల్చం పావనిలకు సోమవారం వైసీపీ ఉప్పు భద్రయ్య కల్యాలణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చేవెళ్ల శివకృష్ణ సింగల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ,మునుగోడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దగొని రమేష్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

చెరువుగట్టులో చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని లోని చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతిసమేత జడల రామలింగేశ్వర స్వామి వారిని సోమవారం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు, రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగట్టె నవీన్‌రెడ్డి, కట్ట సాయి, ఒంటెపాక శివకుమార్, శ్రీకాంత్, మిరియాల సైదులు, వంటిపాక శివ, వేణు ,యూత్ కాంగ్రెస్ లీడర్ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో మార్చి 8 నుండి 10వ తేదీ వరకు జరగనున్న శ్రీ భవాని శంకర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆలయ అవరణలో సోమవారం ఇందురు విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డిలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్,పాశం సత్తిరెడ్డి,జంగం శంకరయ్య, సిరికొండ జాంగిర్,పంతంగి రాజు,గాడిపల్లి యాదయ్య,కందుల శ్రీను, కందుల మహేష్,కదిరేణి మురళి, కందుల శంకరయ్య, యాదయ్య, భాస్కర్, బాలరాజు, రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి జూనియర్ కళాశాలలో వీడ్కోలు

నవతెలంగాణ-నార్కట్ పల్లి

పట్టణ కేంద్రంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు సోమవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కళాశాల ప్రధానాధ్యాపకులు సాగి శైలేంద్ర కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ క్రమశిక్షణతో మంచి నడవడితో ఉండాలని ఆకాంక్షించారు అనంతరం విద్యార్థులు తమ తమ నైపుణ్యాలతో నృత్య ,నాటిక ప్రదర్శనలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవహర్త ముద్దం నరసింహ గౌడ్ ముద్రబోయిన మల్లేష్, కావటి సత్తయ్య, తరాల శ్రీశైలం అధ్యాపకులు బ్రహ్మచారి, శబరినాథ్,నర్సింహ, శ్వేత, స్రవంతి, గణేష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

నమాత్‌పల్లి గుడిలో చోరి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని సమాత్‌పల్లి గ్రామంలోని శ్రీపూర్ణగిరి లక్ష్మినర్సింహస్వామి గేడిలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. భువనగిరి రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గుడిలోని హుండీ తాళం పగులగొట్టి అందజా 2 నెలల హుండీలో డబ్బులు దొంగిలించారు. ఆలయ చైర్మెన్ లక్ష్మీనారాయణ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన రైతు , మాజీ ఎంపీటీసీ రేగు జంగులు (50) అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబానికి పిఎసిఎస్ చందుపట్ల బ్యాంకు తరపున 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బ్యాంకు చైర్మన్ మందాడి లక్ష్మీ నరసింహారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్ రెడ్డి, నల్ల లక్ష్మి, సంఘ సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ్మ నల్లమాసు.రాములు, గుర్రం నాగరాజు, గాజరాజు సత్తయ్య, సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

రేపటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- ఫోన్‌తో ప్రమాదమే...!
- ఇంటర్ పరీక్షలపై ఫోన్ ప్రభావం
- గతేడాది జరిగిన సంఘటనలతో అప్రమత్తమవుతున్న అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

టెన్త్,ఇంటర్ బోర్డ్ పరీక్షల నిర్వహణకు సెల్‌ఫోన్‌లు ముప్పుగా మారాయి.గతేడాది పదో తరగతి పరీక్షల సమయంలో గతేడాది రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనం. పరీక్షలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేసినా.స్మార్ట్‌ఫోన్ల ద్వారా గతేడాది ప్రశ్నాపత్రాలు బయటకు రావడం రాష్ట్రంలో అప్పట్లో సంచలంగా మారింది. దీనిపై గత ప్రభుత్వం కూడా సీరియస్‌గా స్పందించింది. త్వరలో టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభంకానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ నెల చివర నుంచి పరీక్షలు..

ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల28వ తేదీ నుంచి జరగనున్నాయి.జిల్లాలో 16,602 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో ఫస్టియర్



విద్యార్థులు 6,633 మంది, సెకండియర్ విద్యార్థులు 6,722 మంది పరీక్ష రాయనున్నారు.ఇందులోనే వృత్తి విద్యా కోర్సులో మొత్తం 3,247 ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 1,652, సెకండియర్ విద్యార్థులు 1,595 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.జిల్లా వ్యాప్తంగా 32 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. మార్చి 18 నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానుండగా జిల్లాలో 345 పాఠశాలకు చెందిన 11,946 మంది రెగ్యూలర్ విద్యార్థులు, 187 ప్రయివేట్ విద్యాలు మొత్తం 12,133 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

ముందుగానే పేపర్లు బయటకు..

ప్రయివేట్ పరీక్షాకేంద్రాల్లో కొందరు సిబ్బంది ప్రశ్నాపత్రాలను ముందుగానే ఫొటోలు తీసి బయటకు పంపిచించే అవకాశం ఉంటుంది. ఇన్విజిలేటర్లతో పాటు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు సైతం సెల్‌ఫోన్లు వినియోగించడం వల్ల ప్రమాదం పొంచి ఉంది. ప్రస్తుత సంవత్సరంలో కూడా సెల్‌ఫోన్‌ను నిషేధించారు.కానీ పరీక్ష సమయానికి 30 నిమిషాల పాటు ఏదైనా సందేహాలుంటే తెలుసుకునేందుకు ఫోన్లు వినియోగించే అవకాశం ఉంది.ఈ సమయంలో ప్రశ్నాపత్రాలు బయటకు వెళ్లే అవకాశం ఉంటుంది.కొన్ని ప్రయివేట్ కళాశాలల యాజమాన్యాల ఒత్తిళ్లకు తలొగ్గి కొందరు అధికారులు ప్రశ్నాపత్రాలను సెల్‌ఫోన్ల ద్వారా ఫొటోలు తీసి బయటకు పంపించే ప్రయత్నం చేస్తున్నారు.

ఫోన్లు నిషేధించాం, కృష్ణయ్య, డీఐఈవో..

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తాం.సెల్‌ఫోన్లను నిషేధించాం.ఎవరైనా ఫోన్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటాం.ఇదివరకే సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు.అకస్మాత్తుగా తనిఖీలు చేస్తాం.



మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం

మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో నిర్వహించిన మల్లన్న స్వామి జాతరలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ%గ్రామాల్లో నిర్వహించే జాతరలు ఉత్సవాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు గ్రామస్తుల మధ్య ఐకమత్యం వెల్లివిరుస్తుందని తెలిపారు.అనాదిగా వస్తున్న మన ఉత్సవాలను, జాతరలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయిని అశోక్ యాదవ్, అండమైన నరసింహ, చీర మల్లేష్, బాలకృష్ణ యాదవ్, రాములు యాదవ్,చీర ఈదయ్య, మల్లేష్ యాదవ్, రామస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కుమారుడి వేముల విపుల్ కుమార్ జన్మదినం సందర్భంగా సోమవారం వెలిమినేడు హనుమాన్ దేవస్థానంలో వేముల విపుల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి , కాటం సత్తయ్య, ఏనుగు పద్మా రెడ్డి , కర్నాటి మల్లారెడ్డి, దేశబోయిన మల్లేష్, అంశాల శ్రవణ్ కుమార్, వీరమల్ల మల్లేష్, ఆరూరి పాండు, మంకాల శ్రీను, దేవి రెడ్డి లింగారెడ్డి, కాటం గణేష్, అంతటి సాయి, బైకాని స్వామి యాదవ్, దేశబోయిన లింగస్వామి, గోలి అరవింద్, తదితరులు పాల్గొన్నారు..



పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పొదుపు చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.సోమవారం కొత్త బస్టాండ్ వద్ద 2కె రన్‌ను లీడ్ బ్యాంక్ మేనేజర్ చింతల బాపూజీతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి సద్దుల చెరువు వరకు పెద్దఎత్తున నినాదాలు చేస్తు ర్యాలీ సాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 26 నుండి మార్చి 2 వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తుందని తెలిపారు. పొదుపు ఆవశ్యకత గురించి తెలియజేస్తూ అలాగే సైబర్ క్రైమ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు కార్యక్రమాలు చేపట్టనున్నారని తెలిపారు.ఈ వారంలో ప్రజలకు ఎక్కువగా సైబర్‌క్రైమ్‌లో పట్ల అవగాహనపరిచే విధంగా బ్యాంక్ అధికారులు పలు కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. నిర్వహించిన 2కె రన్‌లో 450 మంది యువతీ యువకులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



వైభవంగా ఆలయంలో ఉత్సవాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణ పరిధిలోని కనిగిరి రామస్వామి గట్టు వద్ద ఉన్న సీతారామచంద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శాస్త్రోక్తంగా చక్రస్నానం వైభవంగా జరిగింది ఆలయంలో పూజ నిర్వహించారు పట్టు వస్త్రాలతో అలంకరించారు వేద పఠనం చేశారు వేదాంత మోహన కృష్ణమాచార్యులు వేద పారాయణం చేశారు బ్రహ్మోత్సవాల సందర్భంగా సాంస్కృతిక వైభవంగా సప్తస్వర శ్రీనివాస భజన మండలి గానం చేశారు వెంకట శివ వెంకటరామయ్య పాడిన పాటలు వీనుల విందుగా ఉన్నాయి ఈ కార్యక్రమంలో కళాకారుల సంగం నిర్వాహకులు దంతగా సత్యనారాయణ ఈవో గుజ్జుల కొండారెడ్డి ప్రధాన అర్చకులు నరసింహ చార్యులు భాస్కరాచార్యులు దామోదరాచార్యులు రామకృష్ణమాచార్యులు జగన్నాథచార్యులు గుండా రమేష్ పనుగుపాటి వాసుదేవరావు సిబ్బంది శ్రీనివాస్ సీత తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామపంచాయతీ పరిధిలోని మొండిచింత గ్రామంలో కాంగ్రెస్ జెండాను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కాంగ్రెస్ ఎంతో త్యాగం చేసిందన్నారు.తండాకు రావడానికి రోడ్లు సరిగా లేవని త్వరలోనే సీసీ రోడ్లను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమ్మిలాల్, సీనియర్ నాయ కులు పాలకుర్తి రాజయ్య పాల్గొన్నారు.





మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండలంలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన, నెల్లుట్ల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.సోమవారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, గాజుల తిరుమల్‌రావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటా బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, మాజీ రైతు కో ఆర్డినేటర్ తూముల వెంకటేశ్వర్‌రావు, మాజీ వార్డు సభ్యులు గాజుల ఉపేందర్,సీనియర్ నాయకులు బొడ్డు సూరయ్య, బొడ్డు లక్ష్మయ్య, నెల్లుట్ల మల్లయ్య, నెల్లుట్ల సోమయ్య, పిట్టల జానయ్య, బంటు శ్రీనివాస్, బంటు సంతు, గాజుల ఆంద్రయ్య, గాజుల వెంకటేశ్వర్లు (ఏసోబు), గాజుల అమృతయ్య, గాజుల సుందరయ్య పాల్గొన్నారు.

మృతుల కుటుంబాన్ని పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని మాచారం గ్రామ ఆవాసం విద్యానగర్‌లో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందిన మంద వెంకన్న కుటుంబాన్ని,బొల్లక యలమంచమ్మ కుటుంబాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి సోమవారం పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. అంతకుముందు వెంకన్న, యలమంచమ్మ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాజేష్ అన్న యువసేన సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న చీదేళ్లలో తిరుపతమ్మ గోపయ్య జాతర

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని చీదేళ్లలో రెండు రోజులుగా జరుగుతున్న జాతరలో సోమవారం ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ క్రీడలు ప్రారంభమవగా, రాత్రి మినీ ఈవెంట్స్ నెల్లూరు వారిచే ఆటపాటలు తిలకించడానికి ప్రజలు భారీఎత్తున తరలి వచ్చారు. కోలాటాలు, భాజభజంత్రీలతో చెట్ల ముకుందాపురం పురవీధులలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాములు భారీ ఊరేగింపు నిర్వహించగా, నేడు నలబోలు వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు, రాత్రి 8 గంటలకు నటరాజ నృత్య కళానికేతన్ విజయవాడ వారి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు, బుధవారం రామన్నగూడెంలో అమ్మవారి ఊరేగింపు ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, రాజీవ్‌గాంధీ, జాల సైదులు, గోట్టిపర్తి గోవిందు, కొండమీది పిచ్చయ్య, బిజిగ గోపి, తంగేళ్లపల్లి పాండయ్య, శంకరయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.